

18 వ వసంతంలోకి


సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్





మంగళవారం 7 జనవరి 2025 పేజీలు 10


# తెలంగాణ ఐకాన్‌గా

# చర్లపల్లి రైల్వే టెర్మినల్

## వీడియో కాన్ఫరెన్స్ విధానం ద్వారా ప్రారంభించిన దేశ ప్రధాని నరేంద్రమోడీ






కాప్రా,మేజర్ న్యూస్..అంతర్జాతీయ ప్రమాణాలతో 430కోట్ల వ్యయంతో అధునాతనంగా నిర్మించిన చర్లపల్లి రైల్వే టెర్మినల్ ను సోమవారం వీడియో కాన్ఫరెన్స్ విధానం ద్వారా దేశ ప్రధాని నరేంద్రమోడీ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర గవర్నర్ విష్టుదేవ్ వర్మ,కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి,సోమన్న,బండి సంజయ్,రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు,ఎంపి ఈటెల రాజేందర్,ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి లు హాజరైనారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోడీ రైల్వే శాఖ అభివృాఎద్ధికి తగిన నిధులు కేటాయించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుంకుమార్ జైన్, మాజీ ఎమ్మెల్యేలు ఎన్వీఎస్ ఎస్ ప్రభాకర్,బేతి సుభాష్ రెడ్డి,జిల్లా కలెకర్ట్ గౌతం,స్థానిక కార్పోరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్,కార్పోరేటర్లు జెరిపోతుల ప్రభుదాస్,స్వర్ణరాజ్ శివమణి, రైల్వే శాఖ అధికారులు,నాయకులు పాల్గోన్నారు.

# ఆరాంఘర్ ఫ్లై ఓవర్ ప్రారంభం

## రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః బహదూర్‌పురా జూపార్కు టు ఆరాంఘర్ ప్రధాన జాతీయ రహదారి మార్గంలో రూ.799.74 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించిన ఆరు లైన్ల ఫ్లై ఓవర్ బ్రిడ్జిని సోమ వారం సాయంత్రం రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్‌రెడ్డి ప్రత్యేకంగా రాష్ట్ర ఐ.టి. శాఖ మంత్రి డి. శ్రీధర్‌బాబు,జి.హెచ్.ఎం.సి. మేయర్ గద్వాల విజయలక్ష్మి, హైదరాబాద్ ఏం.పి. అసదుద్దీన్ ఓవైసీ, మజ్లీస్ పార్టీ ఏమ్మెల్యేలు,ఏమ్మెల్సీలతోకల్సి లాంఛనంగా సి.ఎం. ఏ. రేవంత్‌రెడ్డి ప్రారంభించారు.



## నాయకులు బ్యానర్లలో మాత్రమే కనిపిస్తారు,

# పబ్లిక్ సర్వేలలో కాదు




హైదరాబాద్ న్యూస్ సిటీ బ్యూరో. రాంగోపాల్పేట మోండా మార్కెట్కు చెందిన ప్రజలు కాంగ్రెస్ పార్టీ అంటే అధికార పార్టీని బ్యానర్లలో మాత్రమే చూస్తున్నామని, డివిజన్ల వారీగా సర్వేలు జరుగుతున్నాయని ప్రజలు చెబుతుంటే వారికి చేరువకావడం లేదన్నారు. డిసిసి ప్రెసిడెంట్ అని బ్యానర్లో మాత్రమే లో వేసుకుంటారు మరియు డివిజన్ ప్రెసిడెంట్ అని వేసుకుంటారు మరి ఎన్నో పోసిషన్ల్ల బ్యానర్ల్ల మాత్రమే వేసుకుంటారు కానీ ఎటువంటి పనులు మాత్రం ప్రభుత్వం నుంచి మాకు చేయబడుతలేదని ప్రజలు మొరపెట్టుకుంటున్నారు.

# మీ సమస్య....నేరుగా...మీ ఎమ్మెల్యే చెంతకు

మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : మీ సమస్య... నేరుగా...నా(మీ ఎమ్మెల్యే) చెంతకు.., మీ సమస్య... పరిష్కార చర్యలు...ఇకనుంచి... వికాస్ నీతి యాప్ సహాయంతోనే అని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. సమస్యలతో కునారిల్లుతున్న మల్కాజిగిరి నియోజకవర్గంలో ఇక మీ కాలనీ లు, బస్తీలలో నెలకొన్న అన్ని సమస్యలను వికాస్ నీతి యాప్ లో పొందుపరిస్తే నేరుగా నా దృాఎష్టికి చేరతాయి...మా ఎమ్మెల్యే ఎక్కడ ఉంటారు...? ఆయన క్యాంపు కార్యాలయం... ఎక్కడో...? మాకు అందుబాటులో లేదు.. ఎక్కడో దూరంగా ఉంటుంది.., ఆయనను ఎలా కలవాలి...? మా కాలనీ సమస్యలను మా ఎమ్మెల్యేకు ఎలా చెప్పుకోవాలి అని ఆందోళన చెందుతున్న

మిగతా 2లో



## ఆర్టీసి రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నూతన సంవత్సరం 2025 డైరీని

# ఆవిష్కరించిన ముద్దగౌని రామ్మోహన్‌గౌడ్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃతెలంగాణ రాష్ట్ర ఆర్టీసి రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సరం 2025 డైరీని సోమవారం ఉదయం తెలంగాణ ఆర్టీసి రిటైర్డ్ ఉద్యోగుల అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు, పిసిసి మాజీ కార్యదర్శి ముద్దగౌని రామ్మోహన్‌గౌడ్ రిటైర్డ్ ఉద్యోగులతో కలిసి డైరీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆర్టీసి రిటైర్డ్ ఉద్యోగులు మాట్లాడుతూ తమకు పెన్షన్ సౌకర్యం లేదని రేషన్ కార్డు, ఆసరా పెన్షన్ మంజూరు చేయించాలని, రిటైర్డ్ ఉద్యోగులమైన తమకు అంటే భార్య భర్తలకు ఇప్పటి సూపర్‌డీలక్స్, లగ్జరీ బస్సులలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించే విధంగా కృషి చేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 35 వేల మందివరకు ఆర్టీసి రిటైర్డ్ ఉద్యోగులు ఉన్నారని, ఎప్పుడైనా హైదరాబాద్‌లో మీటింగ్ ఏర్పాటు చేసుకోవాలన్నా సొంత భవనం లేదని, హైదరాబాద్‌లో వెయ్యి గజాల స్థలం కెటాయించి భవనం నిర్మించే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయాలని రామ్మోహన్‌గౌడ్‌కు విజ్ఞప్తి చేశారు. సమస్యలను సానుకూలంగా విన్న రామ్మోహ న్‌గౌడ్ మాట్లాడుతూ ముఖ్యమంత్ర రేవంత్‌రెడ్డి, రవాణా శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకువెళ్లి సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా రిటైర్డ్ ఆర్టీసి ఉద్యోగుల సంఘం ముఖ్య సలహాదారులు కోటయ్య, ప్రధాన కార్యదర్శి బుచ్చిరెడ్డి, యూనియన్ నాయకులు యాదగిరి, ఎన్.ఆర్.స్వామి, = రామచం ద్రగౌడ్, వీరాస్వామి, నరసింహ, సుబ్బారావు, సత్యం, యూసుఫ్, హుస్సేన్, కృష్ణ, మొయినోద్దిన్, అప్సర్, సిద్దిక్, సత్యం, కె పి.రావు తదితరులు పాల్గొన్నారు.

# మీ సమస్య...నేరుగా...మీ ఎమ్మెల్యే చెంతకు

**మొదటి పేజీ తరువాయి :**మల్కాజిగిరి నియోజకవర్గం ప్రజలకు చక్కటి మార్గం వికాస్ నీతి యాప్....అని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి దిశానిర్దేశం చేశారు. సోమవారం ఎమ్మెల్యే, తన క్యాంపు కార్యాలయంలో 'వికాస్ నీతి యాప్' ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. మల్కాజిగిరి నియోజక వర్గంలోని సమస్యలను ప్రణాళిక బద్ధంగా పరిష్కరించేందుకు తన వంతు కృాఎషి చేస్తున్నానని ఇందులో భాగంగా నే ప్రజలకు మరింత చేరువలో ఉండేందుకు, వారి సమస్యలు పరిష్కారం చేయడానికి 'వికాస్ నీతి యాప్' లాంచ్ చేసినట్లు చెప్పా రు. ఈ యాప్... జీహెచ్ఎంసీ యాప్ మాదరి గానే పని చేస్తుందన్నారు. ప్రజలు ఈ యాప్ లో తమ సమస్యలను అప్ లోడ్ చేస్తే తన దృా ఎష్టికి వస్తుందన్నారు. ఈ యాప్, మీ సమస్యల పరిష్కారానికి సులువైన మార్గమని చెప్పారు. మీ సమస్య...మేము లేదా అధికా రులు తీసుకుంటున్న చర్యలు, సంబంధిత అధికారుల స్పందన, ప్రణాళికబద్ధమైన చర్యలు తదితర పూర్తి సమాచారాన్ని ఎప్పటి కప్పుడు ఈ యాప్ ద్వారా అందచేస్తామన్నా రు. మీ ఎమ్మెల్యే, మీ కార్పొరేటర్, అధికారు లకు, ప్రజలకు మధ్య ఈ యాప్ వారధిగా ఉంటుందన్నారు. మీకు ఎలాంటి సమస్యలు న్నా, నాతో చెప్పుకోవాలన్నా 'వికాస్ నీతి యాప్' ద్వారా తనను సంప్రదించవచ్చున న్నారు. మల్కాజిగిరి నియోజకవర్గం ప్రజలు దీనిని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి కోరారు. ప్రజా సమస్యలు ప్రణాళికబద్ధంగా సకాలంలో పరిష్కరించేం దుకు వికాస్ నీతి అనే యాప్ ఉపయోగ పడుతుందన్నారు. మల్కాజిగిరి నియోజక వర్గం అంటేనే సమస్యల వలయంగా ఉన్న సమయంలో, తాను ఎమ్మెల్యేగా ఎన్నికయ్యా నని తెలిపారు. తను ఎమ్మెల్యే అయిన తర్వా త, సమస్య తీవ్రతను బట్టి సంబంధిత ఉన్న తాధికారులు, మంత్రులు, ముఖ్యమంత్రి దృాఎష్టికి తీసుకెళ్లగలిగానని చెప్పారు. శాసన సభలో గిగ్ అండ్ ప్లాట్ ఫామ్ వర్కర్స్ సమస్య తాను ప్రస్తావించగా అది పరిష్కార మైందన్నారు. నార్త్ హైదరాబాద్ ప్రజలకు మెట్రో రైల్ ఆవశ్యకతను తాను ప్రస్తావిస్తే, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూ లంగా స్పందించి డిపిఆర్ లు సిద్ధం చేయాల ని అధికారులను ఆదేశించారని చెప్పారు. పేద బ్రాహ్మణ విద్యార్థుల ఓవర్సీస్ స్కాలర్షిప్ పంపిణీలో అధికారులు అలసత్వాన్ని తాను అసెంబ్లీలో గళం విప్పితే, వెంటనే బ్రాహ్మణ పరిషత్ కు వైస్ చైర్ పర్సన్ గా శైలజ రామ య్యర్ ను నియమించారని చెప్పారు.రేషన్ డీలర్ల సమస్యలను పరిష్కరించాలని తాను శాసనసభలో మాట్లాడితే, సంబంధిత మంత్రి సానుకూ లంగా స్పందించారని, త్వరలోనే ఈ సమస్యకు పరిష్కారం లభిస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. వక్ఫ్ భూములకు సంబంధించి రిజిస్ట్రేషన్ నిలిపి వేయాలన్న ఇటీవల వక్ఫ్ బోర్డు సీఓ తీసుకున్న నిర్ణయంతో పేద ప్రజలు కష్టపడి కొనుకున్న ఆస్తులపై హక్కును కోల్పో తారని అసెంబ్లీలో ప్రస్తావించగా, సానుకూ లంగా స్పందించిన ప్రభుత్వం త్వరలోనే ఈ సమస్యను పరిష్కరిస్తామని బదులిచ్చింద న్నారు. అదే విధంగా తనకు ఎన్నికల ప్రచార సమయంలో ప్రజలు తన దృాఎష్టికి తెచ్చిన ప్రధాన సమస్య అయిన ట్రాఫిక్ సమస్య పరిష్కారం కోసం రైల్వే టోల్ గేట్ ల వద్ద ఆర్ యూబిలు నిర్మాణం కోసం కృాఎషి చేస్తు న్నానని ఎమ్మెల్యే చెప్పారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల అభివృాఎద్ది చేశానని, ప్రభుత్వ భూములు కబ్జా నుండి కాపాడేందుకు కృాఎషి చేస్తున్నానని తెలిపారు. మల్కాజిగిరి నియో జకవర్గం లో ఫైర్ స్టేషన్, అల్వాల్ లో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం త్వరలోనే ఏర్పాటు చేస్తానన్నారు. విద్యుత్ సంబంధిత సమస్య లైన అదనపు సబ్ స్టేషన్ లు , కొత్తగా 100 ట్రాన్స్ ఫార్మర్లు, 22 కిలోమీటర్ ల మేరకు త్రీ ఫేస్ వైరింగ్ మార్పిడికి 8 కోట్ల రూపాయలను ఖర్చు చేయనున్నట్లు వెల్లడించారు. గౌతం నగర్, మల్కాజిగిరి, ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని ప్రజల దాహార్తి తీర్చేందు కు, మహీంద్రా హిల్స్ లో భారీ 5ఎంఎల్ రిజర్వాయర్ నిర్మాణానికి విశేష కృాఎషి చేసి సాధించు కున్నామన్నారు. తన దృాఎష్టికి వచ్చిన ప్రతి సమస్యపై లోతుగా అధ్యయనం చేస్తూ పరిష్కారం కోసం కృాఎషి చేస్తున్నానని ఎమ్మెల్యే చెప్పారు. మచ్చ బొల్లారం డివిజన్ పరిధిలోని ఏడు కాలనీల సమస్యలపై పోరా టం చేస్తున్నానని, తుర్కపల్లి గ్రామాన్ని వరద ముంపు నుండి కాపాడేందుకు ఆర్మీ, బల్దియా అధికా రులతో సమీక్ష నిర్వహించామని, త్వరలో పరిష్కారం లభిస్తుందని తెలిపారు. ప్రభుత్వం ప్రకటించిన ఇందిరమ్మ ఇళ్ళల్లో రేషన్ కార్డుల పంపిణిలో కూడా నిజమైన లబ్ధిదారులను గుర్తించి న్యాయం చేస్తామని ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ లు మేకల సునీత రాము యాదవ్, శాంతి శ్రీనివాస్ రెడ్డి, సబితా అనిల్ కిశోర్ గౌడ్ , మాజీ కార్పొరేటర్ ఎన్.జగదీష్ గౌడ్, సీనియర్ నాయకులు,డివిజన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# అనీష్ కుమార్‌ను సన్మానించిన ఎంపీ అనిల్ కుమార్ యాదవ్

### ఆలింగనం చేసుకుని, భుజం తట్టిన ఎంపి అనిల్

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : కాంగ్రెస్ పార్టీ రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్ ఇటీవల నూతనంగా యూత్ కాంగ్రెస్ ఖైరతాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన అనీష్ కుమార్ ను సన్మానించారు. సోమవారం న్యూ ఎమ్మెల్యే క్వార్టర్స్ లో మర్యాదపూర్వకంగా కలిసిన అనీష్ ను ఆయన శాలువాతో సత్కరించి, మిఠాయి తినిపించి అభినందించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీలో కష్టపడిన వాళ్లకి గుర్తింపు లభిస్తుందన్నారు. యువనేత అనీష్ చురుకైన కాంగ్రెస్ కార్యకర్త అని, అనేక ఎండ్లుగా తన కార్యక్రమాలు తెలుసునని అన్నారు. తనకు కాంగ్రెస్ పార్టీలో మంచి భవిష్యత్తు ఉన్నదని తెలిపారు. ఇటీవల యూత్ కాంగ్రెస్ నేతగా నగరంలో తను చేపడుతున్న కార్యక్రమాలు పార్టీ పెద్దలగా తమను ఆకర్షిస్తున్నాయని చెప్పారు. తన కష్టానికి తమ అండ దండలు నిరంతరం ఉంటాయని పేర్కొన్నారు. అనంతరం అనీష్ మాట్లాడుతూ.. తాను అనిల్ కుమార్ ను ఆదర్శప్రాయమైన యువనేతగా గుర్తిస్తానన్నారు. అనేక ఏళ్లుగా తనతో అనుబంధం ఉన్నట్లు



చెప్పారు. తన వెంట నడుస్తూ, కాంగ్రెస్ పార్టీకి సైనికుడిలా పని చేస్తానని తెలిపారు. తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటానని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

## ఎక్స్ రోడ్ ఓపెనింగ్ పనుల పరిశీలన

హైదరాబాద్ : తార్నాక ఎక్స్ రోడ్ ఓపెనింగ్ పనులను గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి, టిటియుసి రాష్ట్ర అధ్యక్షులు శ్రీ మోతే శోభన్ రెడ్డి, జిహెచ్ఎంసి సికింద్రాబాద్ జోనల్ కమిషనర్ రవి కిరణ్ గారు మరియు ఇతర జిహెచ్ఎంసి అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ గారు మాట్లాడుతూ పనుల పురోగతి, వినియోగదారుల అవసరాలు, రోడ్డు డిజైన్, పాదచారుల సౌకర్యాలపై సమీక్ష నిర్వహించిన పనుల ప్రాముఖ్యతను చర్చిస్తూ, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా త్వరితగతిన పనులను పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఇకపై ఈ ప్రాంతంలో ట్రాఫిక్ సమస్యలు తగ్గడానికి, రోడ్డు ప్రక్కన వ్యాపారులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని చెప్పారు. పునరుతం ఏర్పాటు చేయబోతున్న స్మార్ట్ సిగ్నలింగ్ సిస్టమ్, సెంట్రలైజ్డ్ ట్రాఫిక్ మానిటరింగ్ చర్యలు వేగవంతం చేయాలని కూడా ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాలనీల వాసులు, ఇతర అధికారులు పాల్గొన్నారు. ప్రజల సహకారం మరియు అధికారుల కృాఎషితో ఈ పనులు త్వరగా పూర్తి కానున్నాయి.

## అపూర్వ కలయిక





హయత్ నగర్, మేజర్ న్యూస్: హయత్ నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. 2000-2001 పదవ తరగతి బ్యాచ్కి చెందిన విద్యార్థులు చాలా సంవత్సరాల తర్వాత కలుసుకొని, చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా అప్పటి ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమంలో సురేష్, శ్రీరాములు, శ్రీనివాస్, రాజు, వెంకటేష్, దేవ, రవి, సూర్య, ప్రవీణ్, లక్ష్మణ్ చారి, జంగయ్య, భాస్కర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి నేత గౌతమ్ రావు జన్మదిన వేడుకలు



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు డా. ఎన్. గౌతమ్ రావు పుట్టిన రోజు సందర్భంగా బిజెపి నేతలు పార్టీ కార్యాలయంలో శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బీజేపీ నేతలు మాట్లాడుతూ .. జిల్లాలో గౌతమ్ రావు ఆధ్వర్యంలో రాబోయే రోజులలో భాజాపా మరింత పటిష్టం అవుతుందని వారు పేర్కోన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు చింతల రామచందర్రెడ్డి, నేతలు చంద్రశేఖర్, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కేశబోయిన శ్రీధర్, ఎస్టి హాస్టల్స్ కన్వీనర్ మల్లేష్, సుధాకర్, రంజిత్, రాజు గౌడ్, భాను, ప్రమోద్, కవిత, మాధవీ తదితరులు పాల్గోన్నారు.



ఆల్వాల్ : ఆల్వాల్ సర్కిల్, 133మచ్చబోల్లారం డివిజన్ సూర్య నగర్ లో అధ్యాస్ క్లాసెట్ (బోటిక్ ), ను మల్కాజ్గిరి మస్జీద్ ఎం. ఎల్. ఏ.,మైనం పల్లి హన్మాంత రావు నిర్వాహకులతో కలసి ప్రారంభించారు. కార్యక్రమం లో నిమ్మ అశోక్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, శ్రీశైలం యాదవ్, బలవంత రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## బాలికకు గుండె-ఊపిరితిత్తుల మధ్య కణితి

- రెండు రకాల సమస్యలతో బాలికకు తీవ్రంగా ఇబ్బంది
- సంక్లిష్టమైన శస్త్రచికిత్స చేసిన కిమ్స్ ఆస్పత్రి వైద్యులు



హైదరాబాద్, మేజర్ న్యూస్ : ఖమ్మం జిల్లాకు చెందిన 15 ఏళ్ల గిరిజన బాలికకు గుండె, ఊపిరితిత్తుల మధ్యలో అరుదైన కణితి ఏర్పడింది. దీనికి తోడు.. గుండె గదుల మధ్య గోడకు పెద్ద రంధ్రం (ఏఎస్‌డీ) కూడా ఉంది. ఈ రెండు రకాల సమస్యలతో తీవ్రంగా ఇబ్బంది పడుతున్న ఆ బాలికకు కొండాపూర్‌లోని కిమ్స్ ఆస్పత్రికి చెందిన చీఫ్ కార్డియోథొరాసిక్ సర్జన్ డాక్టర్ నిసర్గ, కన్సల్టెంట్ మినిమల్ ఇన్వేజివ్, ఆంకో-థొరాసిక్ సర్జన్ డాక్టర్ సి.రోహన్ రెడ్డి ఒక సంక్లిష్టమైన శస్త్రచికిత్స చేసి, బాలిక ప్రాణాలు కాపాడారు. ఇందుకు సంబంధించిన వివరాలను ఆ వైద్యులు తెలిపారు."ఖమ్మం జిల్లాలో రోజు కూలీ చేసుకునే దంపతుల కుమార్తె అయిన ఈ 15 ఏళ్ల బాలికకు పుట్టుకతోనే గుండె సంబంధిత సమస్యలు ఉన్నాయి. గుండె గదుల మధ్య గోడకు ఏర్పడిన పెద్ద రంధ్రం (ఏఎస్‌డీ) కూడా పుట్టుక తోనే ఉన్నా, తల్లిదండ్రులు గుర్తించలేదు. వాళ్లు గిరిజనులు కావడం,నిరక్షరాస్యత వల్ల ఈ సమస్య గురించి వారికి తెలియలేదు. పాపకు ఆయాసం వస్తుండడంతో స్థానికంగా వైద్యులకు చూపించి, వారి సూచనతో కిమ్స్ ఆస్పత్రికి తీసుకొచ్చారు. ఇక్కడ పాపను పరీక్షిస్తే..మెడియాస్టినల్ టెరటోమా అనే కణితి ఉన్నట్లు తేలింది. అది ఉన్న ప్రాంతం కూడా చాలా సంక్లిష్టమైనది. ఊపిరితిత్తు లకు మధ్యలో, గుండెకు ముందుభాగంలో అది ఏర్పడింది. ఇలాంటి టెరటోమా కణితులు చాలా అరుదుగా కనిపిస్తాయి. దాంతోపాటు.. ఇక్కడకు వచ్చిన తర్వాతే పాపకు ఏఎస్‌డీ కూడా ఉన్న విషయం బయటపడింది. అప్పటివరకు పాప గుండెలో రంధ్రం ఉన్న విషయమే వారికి తెలియదు. ఈ రంధ్రం వల్ల మంచి రక్తం, చెడు రక్తం కలిసిపోయే ప్రమాదం ఉంటుంది. అలా కలిస్తే రక్తప్రసరణకు సంబంధించి తీవ్రమైన సమస్యలు వస్తాయి. ముందుగా టెరటోమా కణితిని తొలగించేందుకు శస్త్రచికిత్స చేశాము. దానికి వీలైనంత తక్కువ కోత మాత్రమే పెట్టాము. కణితి అప్పటికే గుండెపై పొరను కవర్ చేయడంతో పాటు, కొంతవరకు ఊపిరితిత్తులకు కూడా అతుక్కుపోయింది. పుట్టుకతోనే ఏర్పడే ఈ కణితులు ఎక్కువ కాలం గడిచేకొద్దీ ఇలా ఊపిరితిత్తుల్లోకి వెళ్లిపోతాయి. ఈ కేసులో కీలకమైన నరాలు, రక్తనాళాల మీదుగా ఎడమవైపు కణితి వెళ్లింది. దాన్ని తొలగించేటప్పుడు మొత్తం తీసేయాల్సి ఉంటుంది. అందుకోసం ఊపిరితిత్తుల్లోని కొంత భాగాన్ని కూడా తీసేయాల్సి వచ్చింది. అయితే కొంత చిన్నభాగాన్ని మాత్రమే తీయడం వల్ల ఊపిరితిత్తులకు ఎలాంటి ఇబ్బంది ఉండదు. ఇక ఆ తర్వాత మంచి, చెడు రక్తాలు కలిసిపోవడానికి కారణం అవుతున్న గుండె రంధ్రాన్ని పూడ్చే పని మొదలుపెట్టాం. ఇందుకోసం ముందుగా గుండెను కార్డియోపల్మనరీ బైపాస్ మిషన్‌తో అనుసంధానించి, ఆ తర్వాత గుండె పైపొరను ఉపయోగించి.. గుండె గదుల మధ్య గోడకు ఉన్న పెద్ద రంధ్రాన్ని కూడా పూడ్చేశాం. పీడియాట్రిక్ క్రిటికల్ కేర్ విభాగం వైద్యులు, ఫిజియోథెరపిస్టుల సాయంతో పాప చాలా త్వరగా కోలుకుంది.దాంతో శస్త్రచికిత్స చేసిన ఐదు రోజులకే ఆమెను డిశ్చార్జి చేశాం. టెరటోమాలను జెర్మ్ సెల్ ట్యూమర్లు అని కూడా అంటారు. మృదుకణజాలం, జుట్టు, ఎముకలు, మృదులాస్థి, దంతాల్లాంటి నిర్మాణాలు కూడా ఈ టెరటోమాలో ఉన్నాయి. ఇవి శరీరంలో వేరే భాగాలకు వ్యాపించే లక్షనం లేకపోయినా, కొన్నిసార్లు విపరీతంగా వ్యాపించడం వల్ల వాటిని తొలగించడం కష్టమవుతుంది. ఇలాంటి సంక్లిష్టమైన శస్త్రచికిత్సలు చేయడానికి అత్యంత నైపుణ్యం ఉన్న వైద్యసిబ్బందితో పాటు అత్యాధునిక సదుపాయాలు కూడా ఉండాలి.

## విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలి : శ్లోకా చైర్మన్ పట్లోరి కృష్ణా రెడ్డి



బంజారాహిల్స్,/మేజర్ న్యూస్ : శ్లోకా స్కూల్ వార్షికోత్సవం 'నయన 2025' థీమ్‌తో బాలాపూర్ స్కూల్ ప్రాంగణంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ పట్లోరి కృష్ణా రెడ్డి విద్యార్థులకు క్రమశిక్షణతో జీవించడం పై హితబోధ చేశారు. క్రమశిక్షణ ఉన్నతమైన జీవితానికి దోహదం చేస్తుందని, తల్లిదండ్రులు, గురువుల మాటలు పాటించడం కీలకమని సూచించారు.డైరెక్టర్ వెదెరె అశోక్ రెడ్డి విద్యార్థులు పుస్తక పఠనంపై దృష్టి పెట్టాలని, గాడ్జెట్స్‌పై అధిక ష%ఖుంబ% కేటాయించడం మంచిది కాదని అన్నారు. ప్రతిభావంతమైన విద్యార్థులకు సత్కారం నిర్వహించారు. ఈ వేడుకలో సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రజక సంఘ భవనానికి స్థలం కేటాయించాలి



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: రజక సంఘ భవనం కోసం ప్రభుత్వ స్థలం కేటాయించా లని ఓల్డ్ మల్కాజ్గిరి రజక సంఘం సభ్యులు కోరారు.ఈ మేరకు సోమవారం మల్కాజిగిరి డివిజన్ మాజీ కార్పొరేటర్ నిరుగొండ జగదీష్ గౌడ్ ఆధ్వర్యంలో రజక సంఘం సభ్యులు, మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని కలిసి పూలబొకే అందచేసి 2025 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు ఎదుర్కొంటున్న సమస్య లను ఎమ్మెల్యేకు వివరించారు. దీనికి సాను కూలంగా స్పందించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ...రజక సోదరులు ఇప్పుడే తన దృష్టికి తెచ్చిన ఈ సమస్యను తప్పకుండా పరిష్కరి స్తానని హామీనిచ్చారు. రజక సంఘ భవనం ఏర్పాటు కోసం ప్రభుత్వ స్థలం విషయమై అధికారులతో మాట్లాడుతానని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో రజక సంఘం సభ్యులు పాండు, మోహన్, జైహింద్, కృష్ణ, ముని, నర్సింహ,రామ్,ప్రసాద్,హనుమంతు, బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులుగా బోను దుర్గా నరేష్ నియామకం

- ఐకమత్యంతో బీసీలు బలమైన ఉద్యమాలు నిర్మించాలి
- ఏపీలో బీసీ వాదాన్ని బలంగా వినిపించాలి
- పార్లమెంటులో బీసీ బిల్లు పెట్టే వరకు విశ్రమించవద్దు
- కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ పెట్టాలి
- అఖిలపక్షాన్ని చంద్రబాబు ఢిల్లీకి తీసుకెళ్లాలి
- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : బీసీలు ఐక్యమత్యంతో రెండు తెలుగు రాష్ట్రాల్లో బలమైన ఉద్యమాలు నిర్మించాలని, ఏపీలో బీసీ వాదం మారు మోగాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య పిలుపునిచ్చారు. ఈ మేరకు సోమవారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ సమన్వయంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీ అధ్యక్షులుగా బోను దుర్గా నరేష్ ను టైగర్ ఆర్ కృష్ణయ్య నియమించారు. అనంతరం ఏపీ నుంచి తరలివచ్చిన బీసీ నాయకులను ఉద్దేశించి బీసీ టైగర్ ప్రసంగించారు. 76 ఏళ్లుగా బీసీలకు విద్యా, ఉద్యోగ ,ఆర్థిక రాజకీయ, పారిశ్రామిక రంగాల్లో తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. నాచి యప్పన్ కమిటీ ప్రకారం రాజకీయ రంగంలో 14%, ఉద్యోగాల్లో 9 శాతం , అఖిలభారత సర్వీసులో 3 శాతం, కేంద్ర ప్రధాన ఆఫీసర్లలో వంద మందిలో ముగ్గురు మాత్రమే ఉన్నారని, న్యాయవ్యవస్థలో 3 శాతం కంటే తక్కువ ఉన్నారని పేర్కొన్నారు. పార్లమెంటులో బీసీ బిల్లు పెట్టి చట్టసభల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని, కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు, బీసీ ఉద్యోగులకు ప్రమోషన్ల లో రిజర్వేషన్లు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యా ,ఉద్యోగ రిజర్వేషన్లను జనాభా ప్రకారం 27 శాతం నుంచి 56% పెంచాలని, స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లను 20 నుంచి 40% పెంచాలని, రాష్ట్ర బడ్జెట్లలో 20 వేల కోట్ల నిధులు కేటాయించాలని ఆయన స్పష్టం చేశారు. ఎన్డీఏలో కీలకంగా ఉన్న సీఎం చంద్రబాబు అఖిలపక్ష నేతలను ఢిల్లీకి తీసుకెళ్లాలని విజ్ఞప్తి చేశారు. లేకుంటే బలమైన ఉద్యమాలు నిర్మించి, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మెడలు వంచి తమ హక్కులు సాధించుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏపి బీసీ నాయకులు భీమవరపు సురేష్, భీమవరపు హేమ, ఆవుల నరసింహ, పెంట కిరణ్, దినేష్ ,కృష్ణ, రంగు విక్రమ్ ,ముద్ద గణేష్ ,భవాని, వనామ శ్రీనివాస్, చింత శ్రీను, మెండు జ్యోతి, రామకృష్ణ, అశోక్, రామలింగం కల్చరల్ టీం, తెలంగాణ బీసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జనతా పార్టీ పోరాటం ద్వారానే, బీసీ కమిషన్ ఏర్పాటు

**పార్టీ, ఓబీసీ, మేధా వుల పోరం, కన్వినర్ ఆచార్య. యుద్ధవీర్**



హైదరాబాద్ /మేజర్ న్యూస్ : తమ పోరాట పఠిమ ద్వారానే బి సి. కమిషన్ ఏర్పాటు, ఓబీసీ ల లెక్కలకు తెలంగాణ ప్రభుత్వం పూనుకుందని, భారతీయ జనతా పార్టీ, ఓబీసీ, మేధావులు సెల్. కన్వీనర్. ఆచార్య. యుద్ధవీర్ కట్టా స్పష్టం చేశారు. సోమవారం హైదరాబాద్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో ఆయన మాట్లాడుతూ, గత ప్రభుత్వం హయాంలో, నేటి కాంగ్రెస్ మనుగడలో తాము నిరంతరం చేసిన పోరాటల కారంగానే రేవంత్ రెడ్డి, సర్కార్ ఓబీసీ, జనాభా లెక్కలు తీయడానిక పూనుకోవడమే కాకుండా, బీసీ కమిషన్ ఏర్పాటు చేయడం, భారతీయ జనతా పార్టీ, ఓబీసీ, మేధావులు సెల్ చేసిన పోరాటాలే కారణమని యుద్ధవీర్ గుర్తు చేశారు. ఇకనుండి బీసీ లకు గత ప్రభుత్వం, నేటి ప్రభుత్వం ఆయా కార్పొరేషన్ లద్వారా రుణాలు అందించకుండా. బడ్జెట్ లో వేల కోట్లు చూపిస్తూ, నిధులను దారి మళ్లీస్తున్న, ప్రభుత్వం పై, మరో ఉద్యమానికి తమ పార్టీ శ్రేణులు సిద్ధం అవుతున్నారని హెచ్చరించారు. జరుగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ ల జనాభా దామాషా ప్రకారం అన్నీ రాజకీయ పార్టీ లు సీట్లు కేటాయించాలని, జనరల్ స్థానాల్లో బీసీ, ఎస్సి లకు ప్రాధాన్యత ఇవ్వాలని యుద్ధవీర్ డిమాండ్ చేశారు. కాలయాపన చేయకుండా ఓబీసీ ల జనాభా లెక్కలు సత్వరమే పూర్తి చేయాలన్నారు.

## ఆది ఆంధ్ర రమాదేవి ఫరెవర్ మిసెస్ ఇండియా తెలంగాణ విజేత




బంజారాహిల్స్,/మేజర్ న్యూస్ : జైపూర్‌లో నిర్వహించిన ఫరెవర్ మిసెస్ ఇండియా 2024 పోటీలో ఆది ఆంధ్ర రమాదేవి తెలంగాణ రాష్ట్ర విజేతగా ఎంపికయ్యారు. మల్టీ-టాలెంటెడ్ రమాదేవి నటన, మోడలింగ్, మరియు ఇతర రంగాల్లో ప్రతిభ కనబరుస్తూ ఈ టైటిల్ గెలుచుకున్నారు. తెలంగాణలో పుట్టి పెరిగిన రమాదేవి ఒక హెచ్ఆర్ ప్రొఫెషనల్‌గా, అలాగే కళారంగంలో తనను నిరూపించుకున్నారు. ఫరెవర్ ఫ్యాషన్ వీక్‌లో డిజైన్లను ప్రదర్శిస్తూ ఆమె ప్రతిభకు గుర్తింపు తెచ్చుకున్నారు. ఈ విజయాన్ని స్ఫూర్తిగా తీసుకుంటూ మరిన్ని సాధించాలన్న సంకల్పాన్ని వ్యక్తం చేశారు.

**IN THE COURT OF HON'BLE I ADDITIONAL JUNIOR CIVIL JUDGE CUM V ADDITIONAL JUDICIAL MAGISTRATE OF FIRST CLASS, MEDCHAL-MALKAJGIRI DISTRICT (UPPAL), AT: L.B. NAGAR**
**O.S.No. 928 of 2024**

BETWEEN:
Sampangi Chiranjeevi and others ......Plaintiffs
And
1. The Tahsildar, Uppal Mandal, Medchal-Malkajgiri District
2. All the Concerned ...Defendants

The General public hereby informed that Sampangi Chiranjeevi and others have filed the suit for Declaration to declaring the legal status of the Plaintiffs as legal heirs of Late Sampangi Anjaneyulu who died on 09-02-2016. The case is posted for any claims are objections on 04-02-2025 from any concern. Hence if any person is/are having any claims/objections they may appear before this Hon'ble I Additional Junior Civil Judge cum V Additional Judicial Magistrate First Class, Medchal-Malkajgiri District at L.B.Nagar on 04-02-2025 at 10:30 am failing which the matter will be decided on the material available.

**(By order of the Court)**
Sd/-
**YATA BHASKAR, PEEKA RAMAKRISHNA**
**Advocates**
H.No.LIG-97, TSIIC Colony,
Post: ECIL, Hyderabad -500062
**Ph: 9849613691, 9912317626**

# జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు

## ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పించిన చందానగర్ పోలీసులు










చందానగర్,మేజర్ న్యూస్ : జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలలో భాగంగా సోమవారం కొండాపూర్ ఆర్టీఓ ఎంవిఐ వి.నవీన్,ఏఎంవిఐ మనోజ్ కుమార్, చందానగర్ సీఐ పాలవెల్లి,ఎస్ఐ పి.నాగేశ్వర్ రావు సంయుక్త ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా లింగంపల్లి రైల్వేస్టేషన్లో ఆటో డ్రైవర్లకు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే రోడ్డు ప్రమాదాలను నివారించగలుగుతామని అన్నారు.ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ ఆటోలను నడపాలని తెలిపారు. పరిమితికి మించి ఆటోల్లో ఎక్కించరాదన్నారు. ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్సును తీసుకోవాలన్నారు. రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని సూచించారు. సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేసిన, తాగి వాహనం నడిపిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## మధ్యలోనే నిలిచిపోయిన డబుల్ బెడ్ రూమ్‌ల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలి : ఆకుల సతీష్



దుండిగల్ మేజర్ న్యూస్ : దుండిగల్ పరిధిలో బౌరంపేట్, దుండిగల్, గాగిల్లాపూర్ నందు డబుల్ బెడ్ రూములు నిర్మణం మధ్యలోనే నిలిచిపోయిన వాటికీ తక్షణమే నిధుల కేటాయించి, డబుల్ బెడ్ రూమ్ ల నిర్మాణం పూర్తి చేసి అర్హులైన ప్రజలకు కేటాయించాలని ఆకుల సతీష్ తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ అసెంబ్లీ, దుండిగల్ మండలం పరిధిలో డబుల్ బెడ్ రూమ్ లు బౌరంపేట నందు 1640 ప్లాట్లు 120 కోట్ల వ్యయంతో, గాగిల్లాపూర్ నందు ఫస్ట్ సెకండ్ ఫేజ్ 560+640 ప్లాట్లు 90 కోట్ల వ్యయంతో, దుండిగల్ నందు ఫేజ్ 2 నందు 864 ప్లాట్లు 64 కోట్ల వ్యయంతో 2019 సంవత్సరంలో ప్రారంభించి 50 శాతం పనులు పూర్తి చేసిన (దుండిగల్ తప్ప) మిగిలిన నిధుల గత టిఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వం నుంచి మంజూరులో నిర్లక్ష్యం అసమర్థత వైఖరి వల్ల ఇప్పటివరకు డబుల్ బెడ్ రూమ్ పూర్తి చేయలేకపోవడం వల్ల అర్హులైన పేదలకు గుడు దొరికే అవకాశాన్ని కోల్పోతున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో ప్రధానమంత్రి ఆవాస యోజన పథకం సాకారంతో రాష్ట్ర ప్రభుత్వం వాటాతో నిర్మాణమై డబుల్ బెడ్ రూమ్ లో గత బిఆర్ఎస్ ప్రభుత్వం అసమర్థత వైఖరి వల్ల పేద ప్రజలకు ఇల్లు దొరికే అవకాశాలు మరింత ఆలస్యం అవుతుందని అన్నారు. తక్షణమే ఈ మూడు ప్రదేశాల్లో డబుల్ బెడ్ రూమ్ ల నిర్మాణ దశలను పరిశీలించి, నిర్మాణానికి కావాల్సిన నిధులు కేటాయించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ హౌసింగ్ బోర్డ్ అధికారులకు సూచనలు ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో అమలేశ్వరి, అరుణ్ రావు, ఆంజనేయులు, జయశంకర్, చందు, కుమార్ గౌడ్, పాండు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి జన్మదిన వేడుకలు





గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి జన్మదిన వేడుకలు సోమవారం గోపనపల్లి లోని ఆయన కార్యాలయంలో అభిమానులు,బిజెపి పార్టీ శ్రేణుల మధ్య ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు చేసుకున్నారు.ఈ వేడుకలలో గచ్చిబౌలి డివిజన్ ప్రజాప్రతినిధులు, డివిజన్ అధ్యక్షులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, సభ్యులు, సంక్షేమ సంఘాల నాయకులు, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు, అభిమానులు జై గంగాధర్ నినాదాల మధ్య ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా భారీ కేక్ కటింగ్ నిర్వహించి, పుష్పగుచ్చాలతో సత్కరించి, శాలువాలు కప్పి కార్పొరేటర్ గంగాధర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## విశ్వకర్మల శ్రేయస్సుకు కృషి : చైర్మన్ శంభీపూర్ కృష్ణ

దుండిగల్ మేజర్ న్యూస్ : విశ్వకర్మల శ్రేయస్సుకు తమ వంతుగా కృాఎషి చేస్తా మని, భవిష్యత్తులో విశ్వకర్మల ఆర్థిక అభ్యున్నతి కోసం యువతను చైతన్యవంతం చేస్తూ సంఘం పురోభివృద్ధికి కృాఎషి చేస్తామని శంభీపూర్ కృాఎష్ణ పేర్కొన్నారు. సోమవారం బౌరంపేట్ ఇంద్ర కాలనీ, లక్ష్మినగర్ విశ్వకర్మ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ శంభీపూర్ కృాఎష్ణ, బుచ్చిరెడ్డిల చేతుల మీదగా సోమవారం నూతన క్యాలెండర్ ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమానికి పాత్రికేయులు కృాఎష్ణా రెడ్డి, సూర్య సంఘం సభ్యులు, పి వంశీకృాఎష్ణ చారి, ఏం సంగమేష్ చారి, ఎం.ఆంజనేయులు చారి, జి.సత్య చారి, అరవింద చారి, జై సంతోష్ చారి, వి బాలకృాఎష్ణ చారి, బిక్షపతి చారి, అంజన్ కుమార్ చారి, 19వార్డ్ ప్రెసిడెంట్ సోమరాజు, కాలనీ వాసులు పాల్గొన్నారు.



## ప్రజావాణిలో 6 దరఖాస్తుల స్వీకరణ




గాజులరామారం మేజర్ న్యూస్ : గాజులరామారం సర్కిల్ కార్యాలయాల్లో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో మొత్తం 6 దరఖాస్తులను స్వీకరించినట్లు అధికారులు తెలిపారు. టౌన్ ప్లానింగ్ విభాగం- 3, ఇంజనీరింగ్ విభాగంలో-2, ఎలక్ట్రికల్ విభాగంలో -1దరఖాస్తులు స్వీకరించారు. ప్రజల నుంచి స్వీకరించిన దరఖాస్తులను వారంలోగా పరిష్కరిస్తామన్నారు.

## కీసర ఆలయ చైర్మన్‌ను సన్మానించిన శివకుమార్ గౌడ్



కాప్రా,మేజర్ న్యూస్..కీసర శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి దేవస్థాన ఆలయ చైర్మన్ గా తటాకం నారాయణ శర్మ సోమవారం ఆలయ ప్రాంగణంలో ప్రమాణం చేశారు. ఈ సందర్భంగా కాప్రా సర్కిల్ కుషాయిగూడ గౌడ హస్టల్ పాలకమండలి సభ్యులు పాండాల శివకుమార్ గౌడ్ ఆలయ చైర్మన్ తటాకం నారాయణ శర్మను శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం ప్రతినిధులు మేకల శరభయ్య గౌడ్,గూడురి మహేష్ గౌడ్,బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ లు పాల్గొన్నారు.

## మైనార్టీ కమిటీ సభ్యుల ఎన్నిక ... శుభాకాంక్షలు



రహ్మత్‌నగర్, మేజర్ న్యూస్. సికింద్రాబాద్ జిల్లా జూబ్లీహిల్స్ నియోజకవర్గం మైనార్టీ కమిటీలో రహ్మత్‌నగర్ డివిజన్‌కు చెందిన ముగ్తురికి చోటు దక్కడం ఆనందంగా ఉందని డివిజన్ కార్పొరేటర్ సీఎన్.రెడ్డి పేర్కొన్నారు. సింద్రాబాద్ జిల్లా డీసీసి ప్రధాన కార్యదర్శిగా మన్సూర్, జూబ్లీహిల్స్ నియోజకవర్గం మైనార్టీ ఉపాధ్యక్ష్యులుగా మహ్మద్ ఇక్బాల్, డివిజన్ మైనార్టీ కమిటీకి అధ్యక్ష్యునిగా అహ్మద్ ఎన్నికైన సందర్భాన్ని పురస్కరించుకొని కార్పొరేటర్ కార్యాలయంలో సీఎన్.రెడ్డి సోమవారం ముగ్గురికి నియాయక పత్రాలను అందజేసిన అనంతరం వారిని శాలువా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కాంగ్రేస్ పార్టీ నేతలు మన్సూర్, షరీఫ్, సాయిలు, ముబిన్, సంగారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. .

## మ్యాగజైన్ రాక్ అందజేత




హయత్ నగర్, మేజర్ న్యూస్: హయత్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థులు సోమవారం కళాశాలలోని గ్రంథాలయాన్ని మ్యాగజైన్స్ ట్రాక్ ను అందజేశారని కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ సురేష్ బాబు తెలిపారు. చదువుకున్న కాలేజీకి, గ్రంథాలయ విభాగానికి జర్నల్స్, వ్యాగన్స్ డిస్పే రాకులను వారు అందజేసినట్టుగా వివరించారు. వీటి విలువ సుమారు 5000 ఉండవచ్చని గ్రంథపాలకులు డాక్టర్ ఆనంద్ దుర్గాప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల కమిటీ కోఆర్డినేటర్ డాక్టర్ సుబ్రహ్మణ్యం, ఐక్యూఎస్సి కోఆర్డినేటర్ మధు, అధ్యాపకులు బాల నరసింహ, యాదయ్య , కళాశాల పూర్వ విద్యార్థులు సందీప్, మధుకర్, సురేష్, రాము, సుజాత తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణాలో అతి పెద్ద కుంభకోణం "చిత్రపురి"



- ప్రస్తుత అక్రమాల చిత్రపురి కమిటీని రద్దు చేయాలి
- అడ్ హాక్ కమిటీని తక్షణమే ఏర్పాటు చేయాలి
- రౌండ్ టేబుల్ సమావేశంలో ప్రభుత్వానికి అఖిలపక్షం నేతల డిమాండ్

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : మణికొండ, చిత్రపురి కాలనీ, డా. ఏం. ప్రభాకర్ రెడ్డి సినీ వర్కర్స్ కో ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ లో జరిగిన కుంభకోణం తెలంగాణాలో అతి పెద్ద కుంభకోణమని బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్, దేశోద్ధారక భవన్ లో సోమవారం జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో అఖిలపక్ష పార్టీల నేతలు అభిప్రాయపడ్డారు . ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్. బాలరాజ్, సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డి.జి.నరసింహ రావు, టిపిసిసి ప్రధాన కార్యదర్శి చరణ్ కౌశిక్ యాదవ్, టీజెస్ నాయకులు నర్సయ్య, సీనియర్ రాజకీయ నాయకులూ దేశ్ పాండే తదితరులు ప్రసంగించారు. మొదటగా డాక్టర్ దిడ్డి సుధాకర్ మాట్లాడుతూ .. చిత్రపురి అవినీతి, అక్రమాలు తెలంగాణ రాష్ట్రం సిద్దించిన తర్వాత జరిగిన అతి పెద్ద కుంభకోణం అని తెలిపారు. చిత్రపురి బాధితులకు అండగా ఉండటమే కాకుండా అవినీతి అధికారులను జైలుకు పంపించే వరకూ వదిలి పెట్టబోమని తెలిపారు. చరణ్ కౌశిక్ యాదవ్ చిత్రపురి కాలనీ కుంభకోణాన్ని సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని, కుంభకోణానికి పాల్పడ్డ సొసైటీ సభ్యులపై కఠిన చెర్యలు తీసుకునేందుకు ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తానని హామీ ఇచ్చారు. డి జె నర్సింగరావు గారు మాట్లాడుతూ .. ఎర్రజెండా బాధితులకు అండగా ఉంటుందని, చిత్రపురి అక్రమార్కుల భరతం పట్టేవరకూ వదిలేదు అన్నారు. ఎస్. బాలరాజ్ మాట్లాడుతూ.. ప్రభుత్వ అధికారులు ఏమి చేస్తున్నారు, ముందు వారిపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. సిపిఐ ఇప్పటికే చిత్రపురి అవినీతి పై అనేక పోరాటాలు చేసిందని వివరించారు. టీజెస్ నాయకులు నర్సయ్య మాట్లాడుతూ.., దీని గురించి టీజెస్ నాయకులు కోదండరాం కూడా చేర్చించారని, దీనిపై త్వరలో వామపక్ష పార్టీలు, ఆప్ అందరం సీఎంను కలిసి ఖచ్చితంగా దీనిపై నిర్ణయం తీసుకోవాలని కోరుదామన్నారు. దేశ్ పాండే మాట్లాడుతూ, ప్రభుత్వ అధికారులు కోర్ట్ ఆదేశాలను దిక్కరిస్తుంటే ప్రభుత్వం ఏమి చేస్తోంది అని ప్రశ్నించారు. చిత్రపురి అక్రమాలపై అన్నీ పార్టీలతో జాయింట్ యాక్షన్ కమిటీ ఏర్పాటు,ప్రస్తుత అక్రమాల చిత్రపురి కమిటీ ని రద్దు చేయడం,అడ్ హాక్ కమిటీ ని తక్షణమే ఏర్పాటు చేయడం,సీఎం రేవంత్ రెడ్డి కలిసి సమస్య తీవ్రత తెలియజేయడం వంటివి చేయాలని తీర్మానించారు. ఈ సమస్యపై టిపిసిసి ప్రెసిడెంట్ మహేష్ గౌడ్, టిజెఎస్ నేత ఎమ్మెల్సీ కోదండరాం, సిపిఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సిపిఎం కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, ఆమ్ ఆద్మీ కన్వీనర్ దిడ్డి సుధాకర్, దేశ్ పాండే తదితరులు అందరితో కలుపుకొని వెళ్లాలని ఈ సమావేశం నిర్ణయించింది. ఈ సమావేశంలో టీ ఎన్ జీ ఓ మాజీ నాయకులు శ్యాంరావ్, చిత్రపురి ఉద్యమకారులు కస్తూరి శ్రీనివాస్, సామాజిక ఉద్యమకారులు భద్ర, సీఐటీయూ జూనియర్ ఆర్టిస్ట్ యూనియన్ నాయకులు సంకూరి రవీందర్, ఆమ్ ఆద్మీ యూత్ వింగ్ అధ్యక్షులు విజయ్ మల్లంగి, ఆమ్ ఆద్మీ మహిళా వింగ్ ప్రధాన కార్యదర్శి అడ్వకెట్ యమునా గౌడ్, పార్టీ అధికార ప్రతినిధులు ఆఫ్సా సలాం మరియు జ్వాద్ షరీఫ్, పవార్. వికాస్ రెడ్డి, సుధారాణి, డాక్టర్స్ వింగ్ అధ్యక్షులు డాక్టర్ లాక్షా నాయుడు, మౌనిక, వైశాలి, రమావేణి, రాజు, సినీ దర్శకులు కాట్రగడ్డ రవితేజ, మద్దినేని రమేష్, బాధితులు నిర్మల, పద్మావతి, తదితరులు పాల్గొన్నారు.


# దేశాభివృద్ధిలో కాస్ట్, మేనేజ్‌మెంట్ అకౌంటెంట్స్ కీలకం : గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ



బంజారాహిల్స్,/మేజర్ న్యూస్ : కాస్ట్ మరియు మేనేజ్మెంట్ అకౌంటెంట్స్ దేశ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ పేర్కొన్నారు. ది ఇన్స్టిట్యూట్ కాస్ట్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా - హైదరాబాద్ చాప్టర్ డైమండ్ జూబ్లీ ఉత్సవాలు సోమాజిగూడలోని కత్రియా హొటల్‌లో ఘనంగా నిర్వహించారు. గవర్నర్ మాట్లాడుతూ సీఎంఏలు ఆర్థిక నిర్వహణ, వ్యూహాత్మక ప్రణాళిక, ఖర్చుల నియంత్రణలో కీలకమని, భారత్ ఐదు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగడంలో ముఖ్య బాధ్యత కలిగి ఉన్నారన్నారు. ఐసీఎంఏఐ హైదరాబాద్ చాప్టర్ చైర్పర్సన్ డాక్టర్ లావణ్య కందురి మాట్లాడుతూ, 60 ఏళ్ల అంకితభావ సేవలను జరుపుకోవడం గర్వకారణమన్నారు. ఈ సంవత్సరం థీమ్ 'ఇన్స్పిరేషన్ ఇంక్యుబేటర్ - స్టెప్ ఇన్టు యాక్షన్' ద్వారా ఆలోచనలను కార్యరూపంలోకి మారుస్తున్నామని తెలిపారు. ఐసీఎంఏఐ ప్రెసిడెంట్ బిభూతి భూషన్ నాయక్, వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస ప్రసాద్, మరియు కౌన్సిల్ సభ్యులు సహా ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. గవర్నర్ మాట్లాడుతూ, 'విజన్ ఇండియాఏ2047' లక్ష్యాలను సాధించేందుకు వినూత్న వ్యూహాలు అవసరమని, ఈ మార్గంలో సీఎంఏలు మారుతున్న ఆర్థిక వాతావరణంలో కీలక పాత్ర పోషిస్తారన్నారు. దేశ ఆర్థిక క్రమశిక్షణ, వనరుల నిర్వహణలో వారి కృషి ప్రశంసనీయమని అన్నారు.

# సమాజ్ వాది పార్టీ ఎస్సీ, ఎస్టి రాష్ట్ర అధ్యక్షుడిగా నర్సింగ్ రావు

సోమాజిగూడ /మేజర్ న్యూస్ :సమాజ్ వాది పార్టీ ఎస్సీ ఎస్టి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా మదిరె నర్సింగ్ రావు నియమితులయ్యారు. లక్నోలోని సమాజ్ వాదీ పార్టీ కేంద్ర కార్యాలయంలో పార్టీ జాతీయ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ ఆదేశాల మేరకు సమాజ్ వాది పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు, మాజీ మంత్రి వ్యాస్ జి గోండ్ చేతుల మీదుగా మదిరె నర్సింగ్ రావు నియామక పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా లక్నోలోని సమాజ్ వాదీ పార్టీ కేంద్ర కార్యాలయంలో నగరానికి చెందిన సామాజికవేత్త, సమాజ్ వాదీ పార్టీ సీనియర్ నేత దండు బోయిన నిత్య కళ్యాణ యాదవ్ తో కలిసి నర్సింగ్ రావు సోమవారం అఖిలేష్ యాదవ్ ను కలిశారు. తెలంగాణ రాష్ట్రంలో సమాజ్ వాదీ పార్టీ సిద్ధాంతాలను వివరిస్తూ పార్టీ పట్ల యువతను, మహిళలను రైతులను ఆకర్షించే విధంగా కృషి చేయాలని అఖిలేష్ యాదవ్ సూచించారు. కళ్యాణ్ యాదవ్ మాట్లాడుతూ త్వరలోనే గ్రేటర్ హైదరాబాద్ వ్యాప్తంగా పెద్ద ఎత్తున సభ్యత్వ నమోదు కార్యక్రమాలతో పాటు పలు సామాజిక కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలిపారు. నర్సింగ్ రావు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న దళితులకు, గిరిజనులకు సమాజ్వాది పార్టీ సిద్ధాంతాలను వివరిస్తూ పార్టీ



కార్యక్రమాలను నిర్వహిస్తామని, తనపై నమ్మకం ఉంచి ఇంత పెద్ద పదవిని తనకు అప్పగించినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మజ్దూర్ సభ జాతీయ అధ్యక్షుడు రాహుల్ నిగమ్ వసి తదితరులు పాల్గొన్నారు.

# హస్తినాపురం డివిజన్ అభివృద్ధే నా లక్ష్యం

**- కార్పొరేటర్ భానోత్ సుజాత నాయక్**



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :శ్రీ రమణ కాలనీ ఫేస్ 1 లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించి అభివృద్ధి చేయనున్నట్లు హస్తినాపురం డివిజన్ కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ తెలిపారు. కాలనీ అధ్యక్షులు సంతోష్ ఆధ్వర్యంలో సోమవారం ఆమెను కలిసి కాలనీలో మౌలిక సదుపాయాలతో పాటు రోడ్డు వీధిలైట్లు డ్రైనేజ్ సమస్యను పరిష్కరించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన కార్పొరేటర్ వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి అట్టి పనులు చేపట్టాలని ఆదేశించారు. కాలనీలో నెలకొన్న సమస్యలను తన దృష్టికి తీసుకురావాలని, అట్టి సమస్యలను వెంటనే పరిష్కరిస్తారని పేర్కొన్నారు. డివిజన్ ను అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే తన లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో సంతోష్, బాలాజీ ,రాజిరెడ్డి ,సుధాకర్, గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో పసుపు సైనికులు ఏకంకావాలి

- టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు అరవింద్ కుమార్ గౌడ్
- సినిమా ఇండస్ట్రీ 24 క్రాఫ్స్ సభ్యులందరితో పసుపు సైనికుడు శ్రీశైలపు మహానంది ఆధ్వర్యం లో
- కృష్ణ నగర్, ఇందిరానగర్ లో టీడీపీ సభ్యత్వం నమోదు



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: తెలంగాణ లో టీడీపీ అభివృద్ధికి కృషి చేస్తున్నామని, తెలంగాణ లో పసుపు సైనికులు ఏకంకవాలని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు అరవింద్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. ఆదివారం కృష్ణ నగర్, ఇందిరానగర్ లో సినిమా ఇండస్ట్రీ 24 క్రాఫ్స్ సభ్యులందరితో పసుపు సైనికుడు శ్రీశైలపు మహానంది ఆధ్వర్యం లో టీడీపీ సభ్యత్వం నమోదు కార్యక్రమం నిర్వహించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సభ్యత్వం నమోదు కార్యక్రమంకి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పొలిట్ బ్యూరో సభ్యులు అరవింద్ కుమార్ గౌడ్ హాజరయ్యారు. టీడీపీ మాజీ రాష్ట్ర కార్యదర్శి శ్రీశైలపు మహానంది (టైగర్%రి%, సీనియర్ నాయకులు వీరవల్లి శ్రీనివాస్, సింహాద్రి, ఖాదర్ రవి, శ్రీనాథ్ మహేష్, యశ్వంత్ ,మురళి, రాము, సత్తిబాబు వాసు, చిన్ని, వివిధ యూనియన్ల సినీ కార్మికులు పాల్గొని సభ్యత్వం నమోదు చేయించుకున్నారు.

# కిడ్నీ బాధితురాలికి సిఎం రిలీఫ్ ఫండ్ అందజేత



హైదరాబాద్, మేజర్‌న్యూస్: కూకట్‌పల్లి నియోజకవర్గం అల్లాపూర్ డివిజన్ రామారావు నగర్‌కు చెందిన జి. నిర్మల గత కొంతకాలంగా కిడ్నీ సమస్యతో బాధపడుతున్నారు. ఈ సమస్యను తెలుసుకున్న గ్రేటర్ హైదరాబాద్ బిసి యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ బండారి కుమార్ కిడ్నీ సమస్యతో బాధపడుతున్న నిర్మల యొక్క ఆరోగ్య పరిస్థితిని మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్‌కు తెలియపరచగా ఎంపి సహకారంతో సిఎం రిలీఫ్ ఫండ్ నుంచి వైద్య ఖర్చుల నిమిత్తం చెక్ రూపేణా ఆమె కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈసందర్భంగా ప్రజా సమస్యలపై స్పందిస్తూ, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న బండారి కుమార్, బిసి సంఘం సభ్యులను స్థానికులు అభినందించారు. ఈసందర్భంగా బిసి యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ బండారి కుమార్ మాట్లాడుతూ బాధితురాలికి సిఎం రిలీఫ్ ఫండ్ నుండి ఆర్థిక సహాయం అందడానికి సహకారం అందించిన ఎంపి ఈటల రాజేందర్‌కు కృతజ్ఞత లు తెలుపుతూ, ప్రజా సమస్యలు పరిష్కరించడంలో ఎల్లప్పుడూ ముందుంటామని, సంఘ సభ్యులందరం సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఈసందర్భంగా తెలిపారు.

# అన్ని కాలనీలలో కనీస సదుపాయాల కల్పిస్తా

**కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్**



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: అన్ని కాలనీ లలో ప్రజలకు అవసరమైన కనీస సదుపా యాల కల్పిస్తానని గౌతంనగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్ అన్నారు సోమవారం డివిజన్ పరిధిలోని వాణినగర్ తదితర ప్రాంతాలలో ఆమె పర్య టించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ...వాణీనగర్ లో డ్రైనేజీ ,రోడ్లు, మంచి నీటి సమస్యతో పాటు మౌలిక వసతులు కల్పిస్తానని కాలనీవాసులకు హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# చర్లపల్లి రైల్వే స్టేషన్ ప్రారంభోత్సవానికి తరలిన కార్పొరేటర్లు, బీజేపీ నాయకులు





మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : రూ 413 కోట్లతో ఆధునీకరించిన చర్లపల్లి రైల్వే స్టేషన్ ను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వర్చువల్ గా ప్రారంభించారు. అంగరంగ వైభవంగా జరిగిన ఈ కార్యక్రమానికి కేంద్ర రైల్వే శాఖ మంత్రి వర్యులు అశ్వినీ వైష్ణవ్ గారు, కేంద్ర బొగ్గు మరియు గనుల శాఖ మంత్రి, రాష్ట్ర అధ్యక్షు లు జి.కిషన్ రెడ్డి, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు,మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్, మాజీ ఎమ్మెల్సీ ఎన్. రాం చందర్ రావు, ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్ వీ ఎస్ ప్రభాకర్, రైల్వే ఉన్నతాధికారులు తదిత రులు హజరైనారు. వీరితో పాటుగా మల్కాజి గిరి, మౌలాలి, నేరేడ్ మెట్ డివిజన్ ల కార్పొరేటర్ లు శ్రవణ్, గున్నాల సునీత శేఖర్ యాదవ్,కొత్తపల్లి మీనా ఉపేందర్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర,జిల్లా,డివిజన్ ల నాయకులు అధిక సంఖ్యలో తరలి వెళ్ళారు. ఈ సందర్భంగా వారు కేంద్ర మంత్రులను, ఎంపీలను మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా స్వాగతించారు. ఎయిర్ పోర్టును తలపిస్తున్న చర్లపల్లి రైల్వే స్టేషన్ : కార్పొరేటర్లు ఎయిర్ పోర్టును తలపించే విధంగా ఉన్న చర్లపల్లి రైల్వే స్టేషన్ ఉందని మౌలాలి, నేరేడ్ మెట్ డివిజన్ ల కార్పొరేటర్లు గున్నాల సునీత శేఖర్ యాదవ్, కొత్తపల్లి మీనా ఉపేందర్ రెడ్డి లు అన్నారు. సోమవారం చర్ల పల్లి రైల్వే స్టేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి తరలి వెళ్లిన కార్పొరేటర్ లు మాట్లాడుతూ... 413 కోట్ల కేంద్ర నిధులతో చర్లపల్లి రైల్వే స్టేషన్ ను అద్భుతంగా రూపు దిద్దారన్నారు. చర్లపల్లి రైల్వే స్టేషన్ నిజంగా ఇది తెలంగాణకి మకుటాయమానంగా నిలుస్తుందన్నారు. ఒకప్పుడు దుర్గంధ పూరితంగా, మురికి కూపాలుగా రైల్వే స్టేషన్లు ఉండేవని, కేంద్రంలో బీజేపీ ప్రభుత్వ పాలనలో రైల్వే స్టేషన్లకు మహార్ధశ పట్టిందన్నారు. ఆధునిక హంగుల తో విమానాశ్రయంలా కనిపించే విధంగా తీర్చిదిద్దినందుకు రైలు ప్రయాణికుల తరువు న ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి, రైల్వే శాఖ మంత్రి అశ్వని వైష్ణవికి, కేంద్ర మంత్రులు, ఎంపీలకు కృాఎతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వీకే మహేష్, బిజెపి ఓబీసీ తెలంగాణ రాష్ట్ర కార్య వర్గ సభ్యులు దొమ్మాటి సంతోష్ కుమార్, సీనియర్ నాయకులు మేకల మోహన్ యాద వ్ , ధనుంజయ, మడిపడిగ జగధీష్ గౌడ్, కిరణ్, మౌలాలి డివిజన్ మహిళా అధ్యక్షు రాలు రాధాబాయి తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేటర్‌ను కలిసిన ఏఎస్ రాజు నగర్, కేకే ఎన్‌క్లేవ్ కాలనీల అసోసియేషన్ సభ్యులు సభ్యులు

మియాపూర్,మేజర్ న్యూస్ : మియాపూర్ డివిజన్ పరిధిలోని ఏఎస్ రాజు నగర్, కేకే ఎనక్లైవ్ కాలనీల అసోసియేషన్ సభ్యులు మియాపూర్ డివిజన్ కార్పొరేటర్, జీహెచ్ఎంసీస్టాండింగ్ కమిటీ సభ్యుడు ఉప్పలపాటి శ్రీకాంత్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కాలనీలలో చేపట్టాల్సిన అభివృా ఎద్ధి పనులపై చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలనీలో మౌలిక వసతుల కల్పనకు కృాఎషి చేయాలనీ కార్పొరేటర్ ఉప్పలపాటిని కోరారు. ఈ క్రమంలో కార్పొరేటర్ ఉప్పలపాటి సానుకూలంగా స్పందించారు. డివిజన్ లో ప్రాధాన్యత క్రమంలో అభివృాఎద్ధి పనులను చేపడుతూన్నట్లు తెలిపారు. సమస్యలను పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ దృాఎష్టికి తీసుకెళ్లి పరిష్కరించడానికి కృాఎషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ రాజు నగర్ కాలనీ వాసులు సుధాకర్ రెడ్డి,శ్రీనివాసరావు, వర్మ, ప్రసన్న, నాగరాజు, శివ,విశ్వనాథరాజు, బలరాం.. కేకే ఎనక్లైవ్ అసోసియేషన్ సభ్యులు, రవి కొత్తూరు ,ప్రసాద్ రాజు,శ్రీధర్ ,సోమనాథ్ దాస్,దుర్గా ప్రసాద్ పూసరాల,



అశ్విని కుమార్ శరత్ చంద్ర,వెంకట్ నాయుడు,శ్రీరామ్, ఫణి, ప్రసాద్,నవీన్ కుమార్ , నాగరాజు,తదితరులు పాల్గొన్నారు.

# బొమ్మరిల్లు ఫంక్షన్ హాల్‌లో గురుకులాల రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆత్మీయ సమ్మేళనం

## నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ




వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃసాంఘిక సంక్షేమ గురుకులాల రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆత్మీయ సమ్మేళనం వనస్థలిపురం డివిజన్ పరిధిలోని సాగర్ రింగ్ రోడ్డు బొమ్మరిల్లు ఫంక్షన్ హాల్‌లో జరిగింది. ఈ సమావేశానికి సుమారు 150 మంది సభ్యులు హాజరయ్యారు. ముఖ్య అతిధిగా టీచర్స్ ఎమ్మెల్సీ కె. రఘోత్తం రెడ్డి, జెఎసి తరపున తులసి సత్యనారాయణ ఇతర సంఘాల నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా అసోసియేషన్ రూపొందించిన నూతన సంవత్సరం క్యాలెంబర్‌ను ఎమ్మెల్సీ రఘోత్తం రెడ్డి ఆవిష్కరించారు. సమావేశానికి హాజరైన ప్రతి ఒక్కరికి క్యాలెండర్‌తో పాటు మెమొంటోలను అందజేశారు. 70 సంవత్సరాలు దాటిన రిటైర్డ్ ఉద్యోగులను నిర్వాహకులు ప్రత్యేకంగా శాలువాలతో సన్మానించారు. గురుకుల పెన్షనర్స్ కు మెడికల్ రియంబర్స్‌మెంట్ సౌకర్యం కల్పించాలని, మార్చి 2024 నుంచి రిటైర్డ్ అయిన వారికి పెన్షన్ బెనిఫిట్స్ విడుదల చేయాలని, పెండింగ్ డి.ఎలను విడుదల చేయాలని సంఘం అధ్యక్షులు దేవిరెడ్డి వెంకట్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎమ్. రాఘవేందర్‌రావులు కోరారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ సిద్ధం : శంభీపూర్ క్రిష్ణ



దుందిగల్ మేజర్ న్యూస్ : ప్రజా సమస్యలను తన దృాఎష్టికి తీసుకొస్తే వాటి పరిష్కారానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ అన్నారు. సోమవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, సంక్షేమ సంఘాల సభ్యులు, కార్యకర్తలు, అభిమానులు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణని మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా పలు కాలనీలలో పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం సూర్య తెలుగు దినపత్రిక వారి నూతన సంవత్సరం 2025 క్యాలెండర్ ను ఆవిష్కరించారు.

# ప్రజావాణి సమస్యలు సత్వరమే పరిష్కరించాలి

## కూన శ్రీశైలం గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : ప్రజావాణి సమస్యలను సంబందిత శాఖ అధికారులు సత్వరమే పరిష్కరించకుండా కాలయాపన చేస్తున్నారని, ప్రజలు ప్రజావాణిలో నీటి సమస్యలపై ఫిర్యాదు చేసిన ఎందుకు చర్యలు చేపట్టలేదని హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్బి అధికారులను మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ నిలదీశారు. సోమవారం కత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని వాటర్ వర్క్స కార్యాలయంలో జరిగిన ప్రజావాణిలో కూన శ్రీశైలం గౌడ్ పాల్గొన్నారు. వివిధ డివిజన్లలోని ఆదర్శనగర్, దేవభూమి నగర్, మెట్కాన్ గూడ, శారదా కాలనీ, కెకెఎమ్ నగర్, రాజీవ్ గాంధీనగర్, కళావతి నగర్, శ్రీవేను ఎంక్లవ్, చింతల్ సూరారం కాలనీ, జగద్గిరిగుట్టలో నీళ్లలో ప్రెజర్, సరిపడే త్రాగు నీటి సమస్యలపై జనరల్ మేనేజర్ అశోక్, అధికారుల దృాఎష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా అధికారులను నిలదీసి.. ప్రజలకు మంచినీటి సమస్య రాకుండా చూడాలన్నారు. ఈ సందర్భంగా శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రజల సంక్షేమం కోసమే అన్నారు. ప్రజావాణిలో వచ్చిన సమస్య పరిష్కరించే ప్రయత్నం చేసి ప్రజలకు అందుబాటులో ఉండాల్సిన విధానం అధికారులు మర్చిపోయి.. ఈ ప్రభుత్వాన్ని అప్రదిష్టపాలు చేయాలనీ చూస్తే సహించేది లేదని హెచ్చరించారు. మళ్లీ ఈ విధంగా చేస్తే ముఖ్యమంత్రి దృాఎష్టికి తీసుకెళ్లి అధికారులపై తగిన చర్యలు తీసుకుంటామని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్బి అధికారులపై మండిపడ్డారు.

# ధ్యానంతో మానసిక ప్రశాంతత

## అశ్వితా సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ నాదేండ్ల పాపారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్: ధ్యానంతో మానసిక అశ్విత సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు నారాయణ పాపారావు అన్నారు. అశ్విత సీనియర్స్ సిటిజన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దినోత్సవం లో భాగంగా శ్రీరామచంద్ర మిషన్ కార్యకర్తల ఆధ్వర్యంలో 300 శిక్షణ తరగతులు ఘనంగా ముగిశాయి. జ్ఞానోత్సవం లో భాగంగా మొదటి రోజు కోర్టు ఫుల్ నెస్ రిలాక్సేషన్ నిర్మాణ ప్రక్రియ అంతరంగంలో అనుసంధానం అంశాలపై శిక్షణ తరగతులు జరిగాయి. అద్వైత మహీంద్రా ధ్యాన కమిటీ ఆధ్వర్యంలో ప్రతిరోజు సాయంత్రం ధ్యాన ప్రక్రియ చేయడానికి తీర్మానించారు ప్రతి గురువారం సామూహిక జ్ఞాన ప్రక్రియ కార్యక్రమం జరపాలని కార్యక్రమానికి హాజరైన వారందరూ నిర్ణయించారు. మూడు రోజుల కార్యక్రమాలకు దాదావు 60 మంది మహిళలు పురుషులు హాజరయ్యారు. అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు అధ్యక్షులు నాదెండ్ల పాపారావు, కార్యదర్శి శ్రీనివాసుల రెడ్డి, సంయుక్త కోశాధికారి ఆదిలక్ష్మి, సభ్యులు సుబ్రహ్మణ్యం, కమల్ కుమార్, విజయ విఠల్, అర్జునరావు తదితరులు పాల్గొన్నారు.

# వీరాంజనేయ కాలనీలో ముగ్గుల పోటీలు

## సొంత ఖర్చులతో బహుమతులు అందజేసిన కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని వీరాంజనేయ కాలనీలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొనా నిర్వహించిన ముగ్గుల్ల పోటీలలో స్థానిక కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోటీల విజేతలకు సొంత ఖర్చులతో కార్పొరేటర్ బహుమతులు అందజేశారు. కాలనీలలో ముగ్గుల పోటీలు నిర్వహించడం ద్వారా వారిలో ఉన్న నైపుణ్యాలను వెలికి తీయవచ్చని అందుకోసం సందర్భానుసారంగా మహిళలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా కార్పొరేటర్ అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ కార్యవర్గ సభ్యులు, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# సంస్కార భారతి రంగారెడ్డి జిల్లా సమితి అధ్యక్షులుగా కృష్ణాదిశేష పెంటపాటి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః సంస్కార భారతి రంగారెడ్డి జిల్లా సమితి సమావేశం తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ వాడ్రేవు శివాజీ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ శివాజీ మాట్లాడుతూ వ్యక్తి నిర్మాణం కుటుంబ ప్రభోధం సామాజిక స్పృహలతో పాటు దేశ భక్తి పెంచుతూ వీటిని లలిత కళల ద్వారా అందరిలోను ముఖ్యంగా యువతకు అవగాహన కల్పించడమేనన్నారు. 1981వ సంవత్సరంలో ప్రారంభించబడిన సంస్కార భారతి అంచెలంచెలుగా దేశ వ్యాప్తంగా 12 వందలకు పైగా సమితిలు విస్తరించబడి సేవలు అందిస్తున్నాయన్నారు. కృష్ణాదిశేష పెంటపాటి మాట్లాడుతూ సంస్కార భారతి రంగారెడ్డి జిల్లా సమితి అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు సభ్యులకు ధన్యవాదాలు తెలుపుతున్నానని, తనకు ఇచ్చిన బాధ్యతను సక్రమంగా అందరిని కలుపుకొని వారి సహాయ సహకారాలు సూచనలతో ముందుకు వెల్లడానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా సమావేశంలో కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. రంగారెడ్డి జిల్లా సమితి అధ్యక్షులుగా కృష్ణాదిశేష పెంటపాటి, ఉపాధ్యక్షులుగా ఎస్. అప్పారావు, వి. సూర్యప్రకాష్, డాక్టర్ ఎన్.సి కృష్ణకుమారి, అల్లాడి పరమేశ్వర్, ప్రధాన కార్యదర్శిగా ఆర్.వి. శర్మ, సహ ప్రధాన కార్యదర్శిగా సిహెచ్.వి.ఆర్.కె మూర్తి, కార్యదర్శిగా బాలాజీనాయుడు, యం. సూర్యకుమారి, ఎస్.ఎస్. రామశర్మ, కోశాధికారిగా సిహెచ్. దుర్గాప్రసాద్, సహకోశాధికారిగా చల్లా శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులుగా వై. రామలింగేశ్వర్‌రావు, వై.వి. కామేశ్వర్‌రావు, కె.ఎస్.ఆర్. ఆంజనేయులు, ఎం లావణ్య, వి. సాయిమోహన్, బి. జగదీశ్వర్, వివిఎన్‌వి హరిత, వి. ప్రమీల, ఎ శివరామ శర్మ, శ్రీధర్‌శర్మ, కె. జై రామ్, టి. వరుణ్‌కుమార్ లు ఎన్నికయ్యారు.

# ఇందిరా గాంధీ ఓపెన్ యూనివర్శిటీ, స్కూల్ బోర్డ్ సభ్యులుగా డా. బానోత్ ధర్మ



హైదరాబాద్, మేజర్ న్యూస్ సిటీ ప్రతినిధి: డా.బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయ విద్యార్థి సేవల విభాగ జాయింట్ డైరెక్టర్ డా. బానోత్ ధర్మ ఇందిరా గాంధీ ఓపెన్ యూనివర్శిటీ (ఇగ్నో),స్కూల్ బోర్డ్ ఆఫ్ మెంబర్ గా రెండు సంవత్సరాల పాటు కొనసాగనున్నారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ అధికారులు డా. బానోత్ ధర్మను అభినందించారు.

# ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు అందజేసిన కార్పోరేటర్




కాప్రా,మేజర్ న్యూస్..మీర్ పేట్ హెచ్ బికాలనీ డివిజన్ పరిధిలోని తిరుమలనగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్వర్యంలో జిహెచ్ఎంసీ గ్రౌండ్ లో నిర్వహించిన సంక్రాంతి ముగ్గుల పోటీలలో గెలుపోందిన విజేతలకు స్థానిక కార్పోరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ బహుమతులను అందజేశారు. ఈ కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు మల్లేష్ గౌడ్,అమరేంద్రబాబు, వెంకన్నగౌడ్,రాంప్రధీప్, శ్రీనివాస్,చంద్రశేఖర్,కృాఎష్ణమోహన్,శేఖర్, రంగసాయి,మురళీకృాఎష్ణ,శ్రీనివాస్,శశీకళ తదితరులు పాల్గోన్నారు.

# మెట్రో రైల్ నిర్మాణంకోసం ఇండ్లు-స్థలాలు కోల్పోయిన వారికి స్టేషన్లలో వ్యాపారాలు చేసుకునేందుకు ప్రాధాన్యం ఇవ్వండి






సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః పాతబస్తీలో చేపట్టే మెట్రో రైల్ నిర్మాణంకోసం ఇళ్లు,స్థలాలు కోల్పోయిన వారికి మెట్రో స్టేషనలలో వ్యాపారాలు చేసుకునేందుకు మొదటి ప్రాధాన్యతను ఇవ్వాలని హైదరాబాద్ ఎం.పి. అసదుద్దీన్ ఓవైసీ కోరారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో మెట్రో రైల్ నిర్మాణంకోసం ఇళ్లు,స్థలాలు కోల్పోయిన 40 మంది నిర్వాసిత లబ్దిదారులకు రూ.18.63 కోట్ల చెక్కులను హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి,మెట్రో ఎం.డి.ఎన్.వి.ఎస్.రెడ్డిలతోకల్సి ఎం.పి. అసదుద్దీన్ ఓవైసీ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెట్రో ప్రాజెక్టు ఫేజ్-2 కింద 6వ కారిడార్‌ను 7.5 కిలోమీటర్ల మెట్రో నిర్మాణ పనులు ఎం.జి.బి.ఎస్.నుంచి చాంద్రాయణ్‌గుట్టవరకు నాలుగు సంవత్సరాల్లో రూ.2,741 కోట్లతో ప్రభుత్వం చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. మెట్రో మార్గంలో సాలర్‌జంగ్ మ్యూజియం,చార్మినార్,శాలిబండ, ఆలియాబాద్,ఫలక్‌నుమాలలో స్టేషన్లను చేపట్టడం జరుగుతుందన్నారు. అర్హులైన ప్రాంతవాసులకు మెట్రో స్టేషన్లలో ఉపాధి కల్పించి ఆదుకోవాలని,లబ్దిదారులకు గజానికి రూ.60 వేలు చెల్లించవల్సి ఉండగా, రాష్ట్ర ముఖ్యమంత్రి సూచనలమేరకు గజానికి రూ.81వేల వరకు పెంచి భూ నిర్వాసిత లబ్దిదారులకు అందించడం జరుగుతుందన్నారు. మెట్రో ఎం.డి. ఎన్.వి.ఎస్.రెడ్డి మాట్లాడుతూ ఓల్డ్ సిటీలో రూ.2,741 కోట్లతో అత్యంత ఉన్నత ప్రమాణాలతో చేపట్టే మెట్రో లైన్ కారిడార్-6ను నాలుగు సంవత్సరాల్లో పూర్తి చేయడం జరుగుతుందన్నారు. హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ హైదరాబాద్ మహానగరంగా విశ్వ నగరంగా దినదినాభివృద్ధి చెందుతున్న తరుణంలో ఓల్డ్ సిటీ మరింత అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని,మెట్రో లైన్ కింద ఇండ్లు,స్థలం కోల్పోయిన వారికి నష్ట పరిహారంను వేగవంతంగా అందజేయడం జరుగుందన్నారు. ఈ కారయక్రమంలో మెట్రో భూ సేకరణ శాఖ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ స్వర్ణలత, హైదరాబాద్ డివిజన్ ఆర్డీవో కె. రామకృష్ణ, జి.హెచ్.ఎం.సి. అధికారులు తదితరులు పాల్గొన్నారు.


# ఘనంగా..క్రిస్మస్, న్యూ ఇయర్ వేడుకలు




మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని చాణిక్యపురి కమ్యూనిటీ హాల్ లో ఆదివారం సాయంత్రం క్రిస్మస్, న్యూ ఈయర్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి బీ బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, సీనియర్ నేతలు బీకె శ్రీనివాస్, జీఎన్ వీ సతీష్ కుమార్, మల్కాజిగిరి డివిజన్ అధ్యక్షులు జీడి సంపత్ కుమార్ గౌడ్,మౌలాలి డివిజన్ అధ్యక్షుడు పోతుల వినోద్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చెసి క్రిస్మస్, నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ..క్రైస్తవుల సంక్షేమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి విశేషంగా కృాఎషి చేస్తున్నా రన్నారు. క్రిస్మస్ పురస్కరించుకుని మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు అభ్యర్థన మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మల్కాజిగిరి నియోజకవర్గంలోని వివిధ చర్చిలకు 1 లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందచేసిందని తెలిపారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి, ఇందుకు సహకరించిన మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావులకు కాంగ్రెస్ నాయకులు ప్రత్యేక కృాఎతజ్ఞతలు చెప్పారు. ఈ కార్యక్రమంలో దాస్,జాన్ లతో పాటుగా, పాస్టర్స్, పలువురు క్రైస్తవులు పాల్గొన్నారు.

# సెంట్రల్ సర్కిల్ పరిధిలో గృహజ్యోతి కింద 69,026 మంది విద్యుత్ వినియోగదారుల గుర్తింపు-ఎస్.ఈ. పి. వెంకన్న

- ప్రభుత్వ-ప్రైవేట్ రంగాలు ఇతర త్రా కల్పి మొత్తం రూ.47 కోట్లు బకాయిలు
- సెంట్రల్ సర్కిల్‌కు గృహ జ్యోతి కింద ప్రభుత్వంనుంచి రూ.2.83 కోట్ల సబ్సిడీ మంజూరు




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ప్రతినెల 200 యూనిట్లలోపు విద్యుత్‌ను వినియోగించే పేద,మధ్యతరగతి వర్గాల విద్యుత్ వినియోగదారులకు ఉచితంగా విద్యుత్‌ను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని గత ఏడాది మార్చి నెలనుంచి అమలు చేస్తున్న "గృహ జ్యోతి" పథకంను సెంట్రల్ సర్కిల్ పరిధిలోని అజామాబాద్,మెహిదీపట్నం,సైఫాబాద్ డివిజన్ల పరిధిలోని విద్యుత్ సెక్షన్ల పరిధిలో మొత్తం 69,026 మంది విద్యుత్ వినియోగదారులు గృహ జ్యోతి పథకంకు తగిన అర్హులుగా గుర్తించడం జరిగిందని, ప్రస్తుతం 61,453 మంది విద్యుత్ వినియోగదారులకు జీరో బిల్లులు అందజేసి,గృహజ్యోతి పథకంలో పూర్తి లబ్దిని పొందుతున్నారని టిజిఎస్‌పిడిసిఎల్ హైదరాబాద్ సెంట్రల్ సర్కిల్ (ఆపరేషన్స్) సూపరింటెండింగ్ ఇంజనీర్ పి.వెంకన్న తెలిపారు. మొత్తం లబ్దిదారుల్లో 7,216 మంది వినియోగదారులు 200 యూనిట్లకుపైగా విద్యుత్‌ను వాడుకున్నారని,వారందరు బకాయి బిల్లులు చెల్లిస్తే, వారుసైతం గృహజ్యోతికింద ప్రతినెల జీరో బిల్లును పొందేందుకు ఎంతో వీలుక లుగుతుందన్నారు. నాంపల్లి చంద్రవిహార్‌లోని సెంట్రల్ సర్కిల్ కార్యాలయంలో ఎస్.ఈ. పి. వెంకన్న గృహ జ్యోతి పథకంకు సంబంధించిన పూర్తి వివరాలను "మేజర్‌న్యూస్"కు వెల్లడించారు. గృహ జ్యోతి పథకంవ ల్ల 200 యూనిట్లలోపు ఉచితంగా విద్యుత్‌ను వినియోగించడం గొప్ప అదృష్టం తెల్ల రేషన్ కార్డుదారులకు లభించిందని, 200 యూనిట్లకుపైగా విద్యుత్‌ను వినియోగించిన లబ్దిదారులు త్వరగా పెండింగ్ బిల్లును సమీపంలోగల తమ విద్యుత్ కార్యాలయాలవద్ద చెల్లించి, గృహ జ్యోతి పథకం ద్వారా జీరో బిల్లులను పొందాలని ఈ.ఎస్. పి. వెంకన్న కోరారు. ప్రభుత్వ శాఖలు,ప్రైవేట్ రంగాలతోపాటు ఇతర వర్గాలనుంచికూడ పెండింగ్ బిల్లుల వసూలుకు తమ సిబ్బందికి పూర్తి దృష్టిని కేంద్రీకరించడం జరిగిందని, విద్యుత్ వినియోగదారులనుంచి మంచిగానే స్పందన వస్తుందని, బకాయిదారులుకూడ సత్వరమే తమ పెండింగ్ బిల్లులను చెల్లించి,విద్యుత్ సంస్థకు సహకరించాలని ఎస్.ఈ. పి. వెంకన్న కోరారు. రాబోవు వేసవి కాలంలో విద్యుత్ సరఫరాలో ఏలాంటి సమస్యలు తలెత్తకుండ ఉండేందుకుగాను తమ కిందిస్థాయి అధికార,సిబ్బందిసైతం పూర్తి దృష్టిని కేంద్రీకరించిందని ఎస్.ఈ. పి. వెంకన్న తెలిపారు.

# సంక్రాంతికి ఊరెళ్తున్నారా...?

## • అయితే ఈ జాగ్రత్తలు తప్పనిసరి..! • సంక్రాంతికి గ్రామాలకు వెళ్లే వారికి సూచనలు • బాలానగర్ సీఐ నర్సింహ రాజు



బాలానగర్, మేజర్ న్యూస్: సంక్రాంతి పండుగ పిల్లలకు సెలవులుండటంతో చాలా మంది ప్రయాణాలు చేస్తారు. ఇదే అదనుగా దొంగలు చేతివాటం ప్రదర్శిస్తారు. ఊళ్లకు వెళ్ళే వారు అప్రమత్తంగా ఉండాలని, ముందస్తుగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సైబరాబాద్ కమీషనరేట్ పరధిలోని బాలానగర్ పోలీస్ స్టేషన్ సీఐ నర్సింహా రాజు ఓ ప్రకటనలో తెలిపారు. సంక్రాంతి పండుగ దృష్ట్యా చోరీల నియంత్రణకు అన్ని చర్యలు చేపట్టామని, ప్రజలను కూడా అప్రమత్తం చేస్తున్నమన్నారు. రాత్ర వేళల్లో వీధుల్లో గస్తీ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ విషయంలో బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలు కూడా జాగ్రత్తలు తీసుకోవాలని ఈ సందర్బంగా సీఐ నర్సింహా రాజు ప్రజలకు పలు సూచనలు చేశారు. సైబరాబాద్ కమిషనరేట్ లో పోలీసులు నిఘానేత్రం కింద ప్రజలు, కార్పొరేట్ కంపెనీల సీఎస్ఆర్ సహకారంతో ఇప్పటికే సీసీటీవీ లను ఇన్ స్టాల్ చేశారు. తద్వారా ఎన్నో సంచలనాత్మక నేరాలను చేదించామని, ప్రజలు కూడా తమ కాలనీలు, ఇళ్లు, పరిసరాలలో సీసీ కెమెరాలు అమర్చుకోవాలని సూచించారు. ఊరు వెళ్తున్నప్పుడు పక్కింటివారికి ఇంటి పరిసరాలను గమనించమని చెప్పాలి. విలువైన వస్తువులను స్కూటర్ డిక్కీల్లో, కారులలో పెట్టడం చేయరాదు. ద్విచక్రవాహనాలు, కారులను ఇంటి ఆవరణలోనే పార్కింగ్ చేయాలి, రోడ్లపై నిలుపరాదు. బీరువా, లాకర్ తాళాలను ఇంట్లో ఉంచరాదు, తమతోపాటే తీసుకెళ్లాలి. ఇంటికి తాళం వేసిన తర్వాత తాళం కనబడకుండా డోర్ కర్టెన్ వేయాలి. గ్రామాలకు వెళ్లే వారు ఇంట్లో ఏదో ఒక గదిలో లైటు వేసి ఉంచాలి. ఎక్కువ రోజులు విహారయాత్రల్లో ఉంటే పేపర్, పాల వారిని రావద్దని చెప్పాలి. పని మనుషులు ఉంటే రోజూ వాకిలి ఊడ్చమని చెప్పాలి. విలువైన వస్తువుల సమాచారాన్ని, వ్యక్తిగత ఆర్థిక విషయాలను ఇతరులకు చెప్పకూడదు. ఇంట్లో బంగారు నగలు, నగదు ఉంటే వాటిని బ్యాంకు లాకర్లలో భద్రపరుచుకోవడం క్షేమం. లేదా ఎక్కువ రోజులు ఊళ్లకు వెళ్లేవారు విలువైన వస్తువులను వెంట తీసుకెళ్లాలి. టైమర్తో కూడిన లైట్లను ఇంట్లో అమర్చుకోవాలి. బ్యాగుల్లో బంగారు నగలు డబ్బు పెట్టుకొని ప్రయాణం చేస్తున్నప్పుడు బ్యాగులు దగ్గరలో పెట్టుకోవాలి. బ్యాగు బస్సులో పెట్టి కిందికి దిగితే దొంగలు అపహరిస్తారు. ఇంటి డోర్కు సెంట్రల్ లాకింగ్ సిస్టంను ఏర్పాటు చేసుకోవడం సురక్షితం. హోమ్ సెక్యూరిటీ సిస్టం ద్వారా ఇంటర్నెట్ అనుసంధానం ఉన్న మీ మొబైల్ నుంచే మీ ఇంటిని ఎక్కడి నుంచి అయినా లైవ్/ప్రత్యక్షంగా చూసుకునే వీలుంది. ఇంటికి సంబంధించిన నాణ్యమైన సిసిటివి లు (షాయోమీ వంటి కంపెనీలు తక్కువ ధరకే) ఆన్లైన్/ మార్కెట్ లో అందుబాటులో ఉన్నాయి. హోమ్ సెక్యూరిటీ సర్వెలెన్స్ కు ఇవి ఎంతో ఉపయుక్తం. ఇంటి భద్రతాపరంగా ఇంటికి దృఢమైన, నాణ్యమైన తలుపులతో పాటు హై ఎండ్ గోద్రెజ్ హై సెక్యూరిటీ లాక్ సిస్టం ని వాడడం మంచిది. తాళం వేయడం కంటే గోద్రెజ్ డోర్ లాక్ చేయడం వల్ల ఇంట్లో మనుషులు ఉన్నారా? లేరా? అనేది తెలియదు. ఇళ్లకు తాళాలు వేసి ఊర్లకు వెళ్లేటప్పుడు చుట్టు పక్కల వారికి లేదా స్థానిక పోలీస్టేషన్కు సమాచారం అందించాలి. నమ్మకమైన సెక్యూరిటీ గార్డులను, వాచ్ మెన్ ను నియమించుకోవాలి. కాలనీవాళ్లు కమిటీలు వేసుకొని వాచ్మెన్లను, సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకకోవాలి. దూర ప్రాంతాలకు వెళ్లేవారు తమ ఇంటి చిరునామా, ఫోన్ నెంబర్ను సంబంధిత పోలీసు స్టేషన్ అధికారులకు తెలపాలి. దీంతో వారి వివరాలను రిజిస్టర్లో నమోదు చేసుకుని ఊర్లెళ్లిన వారి ఇళ్లపై నిఘాను ఏర్పాటు చేస్తామని సీఐ నర్సింహా రాజు తెలిపారు. కొత్త వ్యక్తుల కదలికలపై 100 డయల్ లేదా సైబరాబాద్ పోలీసు వాట్సాప్ నెంబర్ 9490617444 కు సమాచారం ఇవ్వాలని కోరారు.

## నాలా విస్తరణ పనులపై...అధికారులతో పీఏసీ చైర్మన్ సమీక్ష సమావేశం

కొండాపూర్,మేజర్ న్యూస్ : నాలా విస్తరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ అధికారులను ఆదేశించారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం కొండాపూర్ డివిజన్ పరిధిలోని గఫుర్ నగర్ కాలనీ జంక్షన్ నుండి దుర్గం చెరువు వరకు సైబర్ హిల్స్ నుండి వయా జనార్దన్ హిల్స్ యూరో కిడ్స్ స్కూల్ వరకు 25 కోట్ల 41 లక్షల రూపాయల అంచనావ్యయంతో చేపడుతున్న నాలా విస్తరణ పనులను సోమవారం పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ ఎస్ ఎన్ డి పి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో వరద నీరు కాలనీలను ముంచెత్తుతున్నాయని సమస్య శాశ్వత పరిష్కారం దిశగా పనులు చేపడుతున్నామని భవిష్యత్తు లో వరద సమస్య మళ్ళీ పునరావృతం కాకుండా పటిష్ట చర్యలు తీసుకొని నాల విస్తరణ పనులు చేపడుతున్నామని ఎమ్మెల్యే గాంధీ తెలిపారు. నాలా విస్తరణ పనులను పూర్తి చేసి వరదతో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముంపు గురికాకుండా చూకోవాలన్నారు. ఈ



కార్యక్రమంలో్ా అధికారులు ఈఈ సత్యనారాయణ , డీఈ వశిధర్, ఏ. ఈ వెంకటేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

### ఆటో యూనియన్, గ్రేటర్ అధ్యక్షులు. దయానంద్



హైదరాబాద్ / మేజర్ న్యూస్ : ఆర్థికంగా అన్ని రంగాలలో వెనుకబడిన రవాణా రంగ కార్మికులకు ప్రభుత్వం ప్రత్యేక సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని, తెలంగాణ రాష్ట్ర, ఆటో డ్రైవర్, వర్కర్స్ యూనియన్(ఐఎన్టియుసి) గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు శాబంకర్ దయానంద్ డిమాండ్ చేశారు. సోమవారం , ఐఎన్టియుసి కార్యాలయంలో, యూనియన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్ నర్సింహరెడ్డి, గోద మల్లేష్ గౌడ్ అధ్వర్యంలో యూనియన్ గ్రేటర్ కమిటి ఎన్నిక జరిగింది. గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షునిగా శాబంకర్ దయానంద్, వర్కింగ్ ప్రసిడెంట్ గా మహమ్మద్ ఖలీద్, ఉపాధ్యక్షులుగా నాగమల్లు, డిప్యూటీ జనరల్ సెక్రటరీగా నాగరాజు, జాయింట్ సెక్రటరీగా షేక్ జహంగీర్, అర్గనేజింగ్ సెక్రటరీగా గోపాల రమేష్ తదితరులు ఎన్నికయ్యారు. వీరికి నియమాక పత్రాలను అందజేసి అభినందించారు. అనంతరం వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం, ఆటో మీటర్ చార్జీలు పెంచకుండా ఆటోడ్రైవర్లను మోసం చేసిందని విమర్శించారు. కొంత మంది ప్రతిపక్ష యూనియన్ల నాయకులు వారి పబ్బం గడుపుకోవడం కోసం ఆటోడ్రైవర్లను తప్పుదోవ పట్టిస్తున్నారని అలాంటి వారి మాటలు ఆటోడ్రైవర్లు నమ్మవద్దని చెప్పారు. ప్రభుత్వం ఆటోడ్రైవర్లకు ఇచ్చిన హామీలను అమలు చేస్తుందని తెలిపారు.

## మల్కాజ్గిరి మండల ముదిరాజ్ 2025 క్యాలెండర్‌ను ఆవిష్కరించిన బండ ప్రకాష్ ముదిరాజ్




ఆల్వాలమేజర్ న్యూస్ : తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు , శాసన మండలి డిప్యూటీ ఛైర్మెన్ దా. బండ ప్రకాష్ ముదిరాజ్ ను ఆయన హైదరాబాద్ క్యాంప్ కార్యాలయం లో మల్కాజ్గిరి మండల ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు చెరుకు సాంబ రాజు మర్యాద పూర్వకంగా కలసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన చేతులమీదుగా ముదురాజ్ మహాసభ ప్రతినుదులతో కలసి నట్టనా ఆంగ్ల సంవత్సరం 2025 క్యాలెండరు ను అశ్విసహకరించారు. ఈ సందర్భంగా బండ ప్రకాష్ ముదిరాజ్ ను మల్కాజ్గిరి మండల ముదిరాజ్ మహాసభ ప్రతినుదులు షాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమం లో గద్వాల వంశీ ముదిరాజ్, దండు ప్రసాద్ ముదిరాజ్, బావు, యాదగిరి 'భిక్షపతి రావిభూమయ్య, రంజిత్, అరుణ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.



కాప్రా,మేజర్ న్యూస్..మీర్ పేట్ హెచ్ బికాలనీ డివిజన్ పరిధిలోని ఎన్టీఆర్ నగర్ కాలనీలో స్థానిక కార్పోరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీలో డ్రైనేజీ ,మంచినీటి సరఫరా వంటీ సమస్యలతో ఇబ్బందులు ఎదురుకుంటున్నామని కాలనీ వాసులు కార్పోరేటర్ దృష్టికి తీసుకవచ్చారు. దీంతో కార్పోరేటర్ కాలనీలో నెలకోన్న సమస్యలను త్వరిత గతిన పరిష్కరించేందుకు తగిన కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు వాసుచారి,కాలనీ వాసులు ఎర్రఅంజి తదితరులు పాల్గోన్నారు.

## ప్రజలకు ప్రభుత్వానికి వారధి సూర్య దినపత్రిక

### డిప్యూటీ మేయర్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు వెలికితీస్తూ రాష్ట్ర ప్రజలకు ప్రభుత్వానికి సూర్య దినపత్రిక వారధిగా నిలుస్తుందని డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ పేర్కొన్నారు. సోమవారం నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో డిప్యూటీ మేయర్ కార్యాలయంలో సూర్య దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ (కాలమాని) ను డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, సూర్య దినపత్రిక రిపోర్టర్ కృష్ణ రెడ్డితో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ సూర్య దినపత్రిక నిజాలను నిర్భయంగా రాస్తూ వాస్తవాలను వెలుగులోకి తెస్తోందన్నారు. సామాన్యులను ఆలోచింప చేసి ప్రజలను చైతన్య పరుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బాల వెంగయ్య చౌదరి, 7వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంజునాథ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# శారదానగర్‌లో కళాభారతి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

### విజేతలకు బహుమతుల ప్రదానం




వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃకళాభారతి సాహితీ సాంస్కృతిక సేవా సంస్థ శారదానగర్ వారి ఆధ్వర్యంలో సంక్రాంతి సందర్భంగా శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణం క మ్యూనిటీ హాలు ముందు ఆదివారం సాయంత్రం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో సీనియర్స్ విభాగంలో పి. విద్యారాణి, ఝాన్సీ, శ్వేత, జూనియర్స్‌లో భవ్య శ్రీ, సాయి మనోజ్ఞ, కె. లక్ష్మి హారిక ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందుకున్నారు. పోటీలలో పాల్గొన్న వారందరికి సంస్థ వారు జ్ఞాపికలను అందజేశారు. గత 23 సంవత్సరాల నుండి శారదానగర్ లో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు సంస్థ ప్రతినిధులు కె. యల్. నరసింహరావు, తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ కన్వీనర్ కొప్పోలు జగన్నాధరావు, దేవాలయ కమిటి కార్యదర్శి ఎస్.వి. సుబ్బారావు, సుభాషిణి, డా. ఎస్. అప్పారావు, జి. అంజనాదేవి, జి.లక్ష్మి, కాలనీ సంక్షేమ సంఘం కార్యదర్శి కె.ఎల్. ఎన్. రావు, ఇందిర, అరుణ, సుధాకర్, శ్రీనివాస్, మూర్తి, సుధాకర్‌రెడ్డి, యం. నాగలక్ష్మి, సత్యవతి, ఎన్. షణ్ముఖి, శిరీష, సిహెచ్. వైష్ణవి, సంధ్య, పుష్పాంజలి, నిహారిక తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ రికార్డు విజయం: నైపుణ్యాభివృద్ధి, నాణ్యత పెంపు, మేక్ ఇన్ ఇండియా, స్వచ్ఛ భారత్ అభియాన్‌కు తోడ్పాటు

సోమాజిగూడ/మేజర్ న్యూస్: భారతదేశంలోని నాణ్యత పెంపు, నైపుణ్యాభివృఎద్ధి, మరియు కార్యాలయ నిర్వహణలో అగ్రగామిగా ఉన్న క్వాలిటీ సర్కిల్ ఫోరమ్ ఆఫ్ ఇండియా మరోసారి తన ప్రతిభను ప్రపంచానికి చాటుకుంది. మధ్యప్రదేశ్ రాష్ట్రం గ్వాలియర్లో డిసెంబర్ 27 నుండి 30 వరకు జరిగిన 38వ జాతీయ నాణ్యత సూత్రాల కన్వెన్షన్ () లో రెండు ప్రపంచ రికార్డులను సృా ఎష్టించింది. ప్రపంచ రికార్డులు: ఈ కార్యక్రమంలో 12,117 మంది పాల్గొనడం ద్వారా ప్రపంచ రికార్డు నెలకొల్పడం తో పాటు నాణ్యత ప్రమాణాలపై అత్యధిక ఫ్యాకల్టీ ప్రోగ్రామ్ డేస్: మొత్తం 5,204 ప్రోగ్రామ్ డేస్ పూర్తి చేయడం ద్వారా మరొక ఘనత సాధించింది. ఒక లాభాపేక్షలేని సంస్థగా, జపనీస్ నాణ్యత సూత్రాలను భారతదేశ అవసరాలకు అనుగుణంగా రూపొంది ంచి, శిక్షణ, ఆడిటింగ్, మరియు సర్టిఫికేషన్ ద్వారా సంస్థల సామర్థ్యాన్ని పెంచుతోంది. 5 పద్ధతి (కార్యాలయ నిర్వహణ) దృాఎఢంగా అమలు చేయడం ద్వారా వ్యయాన్ని తగ్గించడం, వనరుల సమర్థవంతమైన వినియోగాన్ని ప్రోత్సహించడం దినీ ప్రధాన లక్ష్యంగా చేసుకొని ముందుకు సాగుతామని అన్నారు. గత నలభై సంవత్సరాలుగా, బీహెచ్‌ఐఎల్, బిఈఎల్, టాటాస్, ఐటీసీ, అదాని, వేదాంత వంటి ప్రముఖ సంస్థలు, ఎంఎస్‌ఎంఈలు, ప్రైవేట్ మరియు ప్రభుత్వ రంగాల సంస్థలు ఈ సంస్ద ద్వారా ప్రయోజనం పొందాయనీ అన్నారు. అంతర్జాతీయ గుర్తింపు ఈ సంస్ట కి మద్దతు గా భారతదేశవ్యాప్తంగా 35 శాఖలతో పాటు, అంతర్జాతీయ నాణ్యత నియంత్రణ వృా ఎత్తాల సమన్వయ కమిటీ సభ్యత్వం ఉంది. 2021లో హైదరాబాద్లో నిర్వహించిన సదస్సు వంటి నాలుగు అంతర్జాతీయ సమావేశాలను కూడా నిర్వహించడం ద్వారా గ్లోబల్ నాణ్యత ప్రమాణాల్లో స్థిరపడింది. జాతీయ కార్యక్రమాలకు మద్దతు యొక్క ఈ విజయాలు స్వచ్ఛ భారత్ అభియాన్, మేక్ ఇన్ ఇండియా, మరియు నైపుణ్యాభివృాఎద్ధి లక్ష్యాలకు పెద్ద బలం. శిక్షణ కార్యక్రమాలు, సర్టిఫికేషన్, మరియు నాణ్యత ప్రమాణాల అమలు ద్వారా, దేశానికి సేవ చేస్తోంది. డి.కే. శ్రీవాస్తవ, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, మరియు చేతన్ చిట్టల్కర్, డైరెక్టర్, మాట్లాడుతూ తమ సంస్థ విజయాలు సాధించడంలో తోడ్పడిన సభ్యులకు, మరియు ప్రమాణాలు ప్రోత్సహించడంలో భాగస్వామ్యమైన సంస్థలకు ధన్యవాదాలు తెలిపారు.

## ఎస్‌పీ నగర్,ఆనందబాగ్‌లలో రైల్వే స్టేషన్‌ల ఏర్పాటు చేయాలి: కార్పొరేటర్ శ్రవణ్ కుమార్

మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి పట్టణ రైలు ప్రయాణికుల సౌకర్యార్థం సర్దార్ పటేల్ నగర్,ఆనందబాగ్ లలో నూతన రైల్వే స్టేషన్ ల ఏర్పాటుకు సహకరించాలని కార్పొరేటర్ వి.శ్రవణ్ కుమార్ కోరారు. సోమ వారం చర్లపల్లి రైల్వే కారిడార్ ప్రారంభోత్సవా నికి హజరైన కేంద్రమంత్రి బండి సంజయ్ ని, కార్పొరేటర్ కలిసి వినతిపత్రం సమర్పించారు. ఆయా ప్రాంతాల్లో రైల్వేస్టేషన్ లు ఏర్పాటు చేస్తే మల్కాజిగిరి, మౌలాలి, నేరేడ్ మెట్ , కాప్రా తదితర ప్రాంతాల ప్రయాణికులకు రైలు ప్రయాణం ఎంతో అనువుగా ఉంటుందని కార్పొరేటర్, మంత్రికి వివరించారు. దీనికి సానుకూలంగా స్పందించిన కేంద్రమంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ..తప్పకుండా ఈ సమస్యను సంబంధిత అధికారుల దృా ఎష్టికి తీసుకుని వెళ్ళి, రైల్వే స్టేషన్ ఏర్పాటుకు కృాఎషి చేస్తానని అన్నారు.



# డిప్యూటీ మేయర్‌కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన క్రైస్తవ పాస్టర్లు



నిజాంపేట్ మేజర్ న్యూస్ : 2025 ప్రజల ఆనందాల సంవత్సరం కావాలని, ప్రతి ఇంటా నూతన సంవత్సరంలో సుఖ సంతోషాలు వెల్లివిరియాలని, సంపద, సమృాఎద్ధి కలుగాలని డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ ఆకాంక్షించారు. సోమవారం నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ క్రైస్తవ పాస్టర్లు డిప్యూటీ మేయర్ కార్యాలయంలో డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ ను మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ వారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు పుచ్చకాయల జాషువా, రమేష్, జాదిక్ కుమార్, ఎమ్. జాషువా, ఈఎమ్. చారీ, ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.


## కాలనీలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తా

### ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



కాప్రా,మేజర్ న్యూస్..కాలనీలో మౌలిక వసతుల కల్పనకు తగిన కృాఎషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. సోమవారం కాప్రా డివిజన్ పరిధిలోని సిఎస్ కాలనీలో స్థానిక కాలనీ వాసులతో కలిసి ఆయన పర్యటించి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్బంగా కాలనీలో నెలకొన్న అంతర్గత రోడ్లు,డ్రైనేజీ ,స్ట్రీట్ లైట్స్ వంటీ సమస్యలను సంబంధిత అధికారులతో చర్చించి వెంటనే పరిష్కరించేందుకు తగిన కృాఎషి చేస్తానని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు బైరీ నవీన్ గౌడ్,కాలనీ అధ్యక్షులు పూజ,ఉపాధ్యక్షులు రాంచందర్,పధ్రాన కార్యదర్శి ప్రసాద్,కోశాధికారి లక్ష్మీప్రియ,కమిటీ సభ్యులు మోహన్ రావు,రామతులసి,రాంచందర్,శ్రీకాంత్ గౌడ్,కాశీ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే భిక్షపతి యాదవ్ జన్మదిన వేడుకలు



కొండాపూర్,మేజర్ న్యూస్ : మాజీ శాసనసభ్యులు బిక్షపతి యాదవ్ జన్మదిన వేడుకలు సోమవారం కొండాపూర్ మసీద్ బండ భారతీయ జనతా పార్టీ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గం నుంచి అభిమానులు, నాయకులు కార్యకర్తలు మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో రాష్ట్ర, జిల్లా, సీనియర్ నాయకులు,డివిజన్ నాయకులు, అభిమానిలు,కాలనీ వాసులు స్థానిక నేతలు కార్యకర్తలు,పెద్దసంఖ్యలో పాల్గొని మాజీ ఎమ్మెల్యే బిక్షపతి యాదవ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## జిల్లా తుది ఓటరు జాబితాను విడుదల చేసిన కలెక్టర్ ప్రతీక్ జైన్...



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి 06):ప్రత్యేక ఓటర్ నమోదు 2025 లో భాగంగా తుది ఓటరు జాబితాను జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ప్రతీక్ జైన్ విడుదల చేశారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలోని కలెక్టర్ ఛాంబర్ లో తుది ఓటరు ముసాయిదా జాబితాపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ తో కలిసి జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించి తుది ఓటర్ ముసాయిదా జాబితాను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో ఓటరు నమోదు తుది జాబితాలో మొత్తం 10 లక్షల మంది ఓటర్లుగా నమోదు అయ్యాయన్నారు. జిల్లాలోని 4 నియోజకవర్గాల్లో 1133 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని తెలిపారు. జిల్లాలో తుది ఓటర్ ముసాయిదా జాబితాలో 10,00,032 మంది ఓటర్లు ఉన్నారని ఇందులో 4,92,613 మంది పురుషులు, 5,07,644 మంది స్త్రీల ఓటర్లతో పాటు 45 మంది ఇతర ఓటర్లుగా నమోదయ్యారని ఆయన తెలిపారు.

# బ్యాక్టీరియా సంక్రమణలను ఎదుర్కోవచ్చు

## గీతం ఆతిథ్య ఉపన్యాసంలో స్పష్టీకరించిన నైపర్ ప్రొఫెసర్ పీవీ భరతం





హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి : నూతన చికిత్సా లక్ష్యాల ద్వారా బ్యాక్టీరియా సంక్రమణ లను ఎదుర్కోవచ్చని మొహాలిలోని నేషనల్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ (నైపర్) ప్రొఫెసర్ పీ.వీ. భరతం అన్నారు. గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ లో 'యాంటీబాక్టీరి యల్స్ టార్గెటింగ్ ఎఫ్టీఎస్ జెడ్ ' అనే అంశంపై సోమవారం ఆయన ఆతిథ్య ఉపన్యాసనం చేశారు. కణ విభజనలో కీలక పాత్ర పోషించే బ్యాక్టీరియా సైటోస్కెలెటల్ ప్రోటీన్ అయిన
ఎఫ్టీఎస్ జెడ్ ' యొక్క ప్రాముఖ్యతను ప్రొఫెసర్ భరతం విశదీకరించారు. ఎఫ్టీఎస్ జెడ్ ' విభజన ప్రదేశంలో జెడ్-రింగ్ అని పిలువబడే రింగ్-వంటి నిర్మాణాన్ని ఏర్పరుస్తుందని, ఇది సైటోకినిసిస్ కు అవసరమైన ప్రోటీన్ కాంప్లెక్స్ అయిన డివైసోమ్ యొక్క గుంపుకు దోహదపడుతుందని చెప్పారు. ముఖ్యంగా ఎఫ్టీఎస్ జెడ్ 'మానవ కణాలలో లేద ని, ఇది యాంటీ బాక్టీరియల్ ఔషధ అభివృద్ధికి ఆకర్షణీయమైన లక్ష్యంగా ఆయన అభివర్ణించారు .ఎఫ్టీఎస్ జెడ్ 'నిరోధకాలు బ్యాక్టీరియా కణ విభజనకు అంతరాయం కలిగించడం ద్వారా ఎలా పనిచేస్తాయో ప్రొఫెసర్ భరతం వివరించారు. ఈ నిరోధకాలు ప్రోటీన్ యొక్క రసాయన ప్రక్రియ,
జీ టి పేస్ కార్యాచరణ లేదా జడ్-రింగ్ ను రూపొందించే దాని సామర్థ్యంతో జోక్యం చేసుకుంటాయని, చివరకు సరైన సెప్టం ఏర్పడకుండా చేస్తుందన్నారు. ఫలితంగా, బాక్టీరియల్ కణాల వృద్ధి నిలిచిపోయి, చివరికి మరణిస్తాయని చెప్పారు. సహజ ఉత్పత్తులు, సింథటిక్ సమ్మేళనాలు, పెప్టైడ్-ఆధారిత నిరోధకాలు వంటి మూడు తరగతులుగా ఎఫ్టీఎస్ జెడ్ 'నిరోధకాలను వర్గీకరించవచ్చని ప్రొఫెసర్ భరతం పేర్కొంటూ,ఈ నిరోధకాల యొక్క చికిత్సా సామర్థ్యాన్ని నొక్కి చెప్పారు. ఎఫ్టీఎస్ జెడ్ ప్రోటీన్ యొక్క అత్యంత సంరక్షించబడిన, ఆవశ్యక స్వభావం కారణంగా సంప్రదాయ యాంటీ బయోటిక్స్ తో పోలిస్తే నిరోధకాలతో గమనించిన పరిమిత నిరోధకతను ఆయన ప్రస్తావించారు. ఎఫ్టీఎస్ జెడ్ నిరోధకాలు ఇప్పటికే ఉన్న యాంటీ బయాటిక్స్ యొక్క సామర్థ్యాన్ని పెంచగలవని, ప్రతిఘటన అభివృద్ధిని ఆలస్యం చేయగలవన్నా రు. తొలుత, స్కూల్ ఆఫ్ ఫార్మసీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి.శివకుమార్ అతిథిని స్వాగతించి, సత్కరించారు. కార్యక్రమ నిర్వాహకుడు డాక్టర్ అబిద్ అబ్దుల్లా వనీ వందన సమర్పణతో ఈ కార్యక్రమం ముగిసింది.

## మరో యూనిట్ లింక్డ్ ఫండ్‌ను ప్రారంభించిన ఎస్ యు డి లైఫ్

హైదరాబాద్: మేజర్ న్యూస్: స్టార్ యూనియన్ డై-ఇచి లైఫ్ ఇన్సురెన్స్ కో. లిమిటెడ్ ఎస్ యు డి ఈ కొత్త సంవత్సరంలో ఎస్ యు డి లైఫ్ మిడ్క్యాప్ మొమెంటం ఇండెక్స్ ఫండ్ను ప్రారంభించినట్లు సగర్వంగా ప్రకటించింది, భారతదేశం యొక్క శక్తివంతమైన మిడ్-క్యాప్ మార్కెట్ వృద్ధి సామర్థ్యాన్ని వినియోగించుకోవడానికి పాలసీదారులకు ఉత్తేజకరమైన అవకాశాన్ని అందిస్తోంది.తెలియని వారికి, మిడ్క్యాప్ కంపెనీలు నిరూపితమైన వ్యాపార నమూనాను కలిగి ఉంటాయి, అధిక వృద్ధికి ప్రధానమైనవి ఈక్విటీ మార్కెట్ల యాజమాన్యంలో తక్కువగా ఉంటాయి. మిడ్-క్యాప్ సూచీలు అధిక అస్థిరతను ప్రదర్శిస్తున్నప్పటికీ, లార్జ్-క్యాప్ సూచీలతో పోలిస్తే అవి దీర్ఘకాలికంగా అధిక రాబడిని అందజేస్తాయి, వృద్ధి-ఆధారిత పెట్టుబడిదారులకు వాటిని బలవంతపు ఎంపికగా మారుస్తాయి. మొమెంటం ఇన్వెస్టింగ్, మరోవైపు, తక్కువ నష్టాన్ని కలిగి ఉంటుంది. ఎస్ యు డి లైఫ్ మిడ్క్యాప్ మొమెంటం ఇండెక్స్ ఫండ్, దాని 6-నెలల రీబ్యాలెన్సింగ్తో, బలహీనమైన వాటిని క్రమపద్ధతిలో తొలగిస్తూనే అత్యుత్తమ పనితీరు కనబరుస్తున్న స్టాక్లను హైలైట్ చేస్తుంది. ఈ రీబ్యాలెన్సింగ్ విధానం బలమైన రాబడిపై దృష్టి పెట్టడమే కాకుండా తక్కువ అస్థిరతను ప్రదర్శించే స్టాక్లకు రివార్డ్లను కూడా అందిస్తుంది.
ఈ ఫండ్ నిఫ్టీ మిడ్క్యాప్ 150 మొమెంటం 50 ఇండెక్స్ను ట్రాక్ చేస్తుంది. స్మార్ట్, మొమెంటం-డ్రైవెన్ స్ట్రాటజీతో తమ పోర్ట్ఫోలియోను మెరుగుపరచుకోవాలని చూస్తున్న వారికి ఇది సరిపోతుంది" అని ఎస్ యు డి లైఫ్ చీఫ్ ఇన్వెస్ట్మెంట్ ఆఫీసర్ ప్రశాంత్ శర్మ అన్నారు.ఎస్ యు డిలైఫ్ యొక్క మిడ్క్యాప్ మొమెంటం ఇండెక్స్ ఫండ్తో, పెట్టుబడిదారులు తమ జీవిత బీమా కవర్ను కొనసాగిస్తూనే భారత వృద్ధి కథ యొక్క ప్రయోజనాలను పొందేందుకు మార్కెట్ ట్రెండ్ల కంటే ముందుండవచ్చు వారి పోర్ట్ఫోలియోలను ఉంచవచ్చు. ఈరోజే పెట్టుబడి పెట్టండి మీ ఆర్థిక లక్ష్యాలను సాధించడానికి నమ్మకంగా అడుగు వేయండి.
ఈ ఫండ్ ఎస్ యు డి లైఫ్ స్టార్ తులిప్, ఎస్ యు డి లైఫ్ వెల్త్ క్రియేటర్, ఎస్ యు డి లైఫ్ వెల్త్ బిల్డర్ ఎస్ యు డి లైఫ్ ఇ-వెల్త్ రాయల్ కింద అందుబాటులో ఉంటుంది.ఈ పాలసీలో, ఇన్వెస్ట్మెంట్ పోర్ట్ఫోలియోల్లో ఇన్వెస్ట్మెంట్ రిస్క్ను పాలసీదారు భరిస్తారు.

## వైద్య అధికారులను కలిసిన పారామెడిక్ వైద్యుల ఐక్యవేదిక సంఘం నాయకులు



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :తెలంగాణ కమ్యూనిటీ పారామెడిక్ వైద్యుల ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు అశోక్ ఉక్కుల ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా.బి.వెంకటేశ్వర్ రావు మరియు తెలంగాణ మెడికల్ %d% గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కె.శ్రీనివాసులు లను సోమవారం మర్యాద పూర్వకంగా కలిసి చిత్ర పట్టాని బహుకరించి శాలువా తో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మంద మహేందర్,నాగార్జున శ్రీనివాస్, సయ్యద్ అబ్దుల్ కవి తదితరులు పాల్గొన్నారు.

## టీవీ న్యూస్ ప్రెజెంటర్స్‌కు 'ఆరాధన' పురస్కారాలు..



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ :టీవీ న్యూస్ ప్రెజెంటర్స్‌కు పురస్కారాలు,సీనియర్ న్యూస్ ప్రెజెంటర్స్‌కు జీవన సాఫల్య పురస్కారాల ప్రదానోత్సవం త్యాగరాయగానసభలో ఆరాధన సంస్థ నిర్వహించింది. ఉమారాణి,పూర్ణిమ,కే.సృజన, అనుశ్రీ,యామిని,షేక్‌రజని బేగం,కే.భవాని, స్వేతారెడ్డి,జి.మమతారెడ్డి, మౌనితనాయుడు, గిరిజా రేపల్లి, ఎస్.షాలిని,స్వర్ణ, దీక్ష,ఎస్.ఆకాంక్ష,కే.పద్మ, బి.ప్రసన్నదేవి,పర్వీన్,సౌజన్య,శ్రీదేవి-టీవీ న్యూస్ ప్రెజెంటర్స్ పురస్కారాలను అందించారు. ఆరాధన టీవీన్యూస్ ప్రెజెంటర్స్ జీవిత సాఫల్య పురస్కారాలను-సతీశ్,స్పందన, సౌజన్య, శివశంకర్ లకు ప్రదానం చేసారు.వీవీరాఘవరెడ్డి పురస్కార ప్రదాత.ఈ సందర్భంగా తెలుగు హిందీ పాటల విభావరి ఉంటుంది. బి.శేషశయనారెడ్డి, జస్టిస్ బూర్గుల మధుసూదన్, జి.హనుమంతరావు(సభాధ్యక్షత),చిల్లారాజశేఖర్‌రెడ్డి,పి.ఉమర్‌ఖాన్, ఇనుగాల యుగంధర్‌రెడ్డి, నిర్మలాప్రభాకర్,వడ్లకొండ వెంకటేశ్వర్‌రావు, వి.ప్రతాప్‌కుమార్, డా.వీరభోగవసంతరాయలు,రామరాజు శ్రీనివాస్,లక్ష్మీశ్రీనివాస్ -అతిథులుగా పాల్గొన్నారు. ఈకార్యక్రమాన్ని సంస్థ వ్యవస్థాపకులు లోకం కృష్ణయ్య(సీనియర్ జర్నలిస్టు) నిర్వహించారు.

## పోగొట్టుకున్న మొబైల్స్ అప్పగింత



అబిడ్స్, మేజర్ న్యూస్: పోగొట్టుకున్న మొబైల్స్‌ను అబిడ్స్ పోలీసులు బాధితులకు అందజేశారు. అబిడ్స్ ఎస్ఐ సుధాకర్ తెలిపిన వివరాల ప్రకారం అబిడ్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో తప్పిపోయిన పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను హ్యాకింగ్ ద్వారా పట్టుకొని రికవరీ చేసి పోగొట్టుకున్న బాధితులకు అందజేశారు. చందానగర్ లో నివాసముండే కే లోకేష్ అక్టోబర్ 8వ తేదీన అబిడ్స్ లోని గ్రీన్ బవర్చి హోటల్ వద్ద రోడ్డు దాటుతుండగా మొబైల్ పడిపోయింది. ఎంతో అబిడ్స్ పోలీసుల ఫిర్యాదు చేయగా రికవరీ చేసి కే లోకేష్ తో పాటు మరో 10 మందికి మొబైల్స్ ఎస్ఐ సుధాకర్ అందజేశారు.

# కథక్ కళాక్షేత్ర..!



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : కథక్ కళాక్షేత్ర ఆధ్వర్యంలో ఇండియన్ క్లాసికల్ డాన్స్ ఫెస్టివల్ నిర్వహించారు. త్యాగరాయగానసభలో సంస్థ డైరెక్టర్ పండిట్ అంజిబాబు ఆధ్వర్యంలో నృత్యాంజలి నిర్వహించారు. డా.కేవీరమణాచారి రిటైర్డ్‌ఐఏఎస్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. తెలుగు యూనివర్సిటీ మాజీ వీసీ ఆచార్య ఎల్లూరి శివారెడ్డి,అనురాధ,డా.కోట్ల హనుమంతరావు,రఫీ,కృష్ణయాదవ్ పాల్గొన్నారు.

## సింగిడి అవార్డులు, కల్చరల్ ఫెస్టివల్ !!



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ : సింగిడి కల్చరల్ ఆర్గనైజేషన్, తెలంగాణ సాంస్కృతిక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో రవీంద్రభారతి మెయిన్‌హాల్లో సింగిడి కల్చరల్ ఫెస్టివల్ నిర్వహించారు. కంద్యన్ డ్యాన్స్ శ్రీలంక,మందాకిని కెనడా,వెరోనిక దాసాయక(శ్రీలంక ఆర్మీ మేజర్) నాట్యప్రదర్శన అలరించింది. సింగిడి కల్చరల్ ఆర్గనైజేషన్ డైరెక్టర్ డాక్టర్ విశ్వకర్మ డీఆర్‌కే ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు..సింగిడి యంగ్ అవార్డుల స్వీకర్తలు-ప్రియాంక, చల్లూరి పూర్ణాచారి,దీకొండ శిరీష, అనిల్‌కుమార్,ఎస్.భీరప్ప, బి.అపర్ణ, కావేరి జ్యోతి, ఎన్.చిత్రా హాసిని, డి.భాగ్యలు పురస్కారాలను అందుకున్నారు. విభిన్న ప్రతిభాసం పన్నతతో కీర్తిపొందుతున్న పలువురు ప్రతిభావంతులను సత్కరించారు..సత్కారం పొందే వారు వీరే-బర్మారాములు, సుందర ఉపాసన, గజ్జెల రంజిత్, సంజయ్‌కుమార్ జోషి, కుమారస్వామి, ఏ.మధుసూదన్‌లు పురస్కారాలు అందుకున్నారు. డీఆర్‌కే విశ్వకర్మ ఈ వేడుకను వైభవంగా నిర్వహించారు.



## అఖిల భారత అయ్యప్ప సేవా సంఘం, వ్యవస్థాపక ట్రస్టీ, డాక్టర్ రాజు గౌడ్ గురు స్వామిని సన్మానించిన దూసరి శ్రీనివాస్ గౌడ్



హైదరాబాద్ / మేజర్ న్యూస్ : అయ్యప్ప సేవా సంఘం ఆధ్వర్యంలో, చెంగూరు రైల్వే స్టేషన్ సమీపంలో, అనేక సంవత్సరాలనుండి, అయ్యప్ప మాల దారులకు ఆశ్రమం, ఆహారాన్ని అందిస్తున్న, సంఘం వ్యవస్థాపక, ట్రస్టీ డాక్టర్. రాజు గౌడ్ ను బి ఆర్ ఎస్. తెలంగాణ రాష్ట్ర, నాయకులు, దూసారి శ్రీనివాస్ గౌడ్ నెత్రుత్వంలోని అయ్యప్ప దీక్షా స్వాములు ఘనంగా సన్మానిచ్చారు. అనంతరం రాజు గౌడ్ సేవా బృందం, శ్రీనివాస్ గౌడ్, తదితరుల ను శాలువాలతో సత్కరించారు. జనవరి 1నుండి 15వరకు రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన అయ్యప్ప దీక్షా స్వాములకు, ఆహారం, ఆశ్రయం కల్పిస్తున్న డాక్టర్. రాజా గౌడ్ సేవలకు , పలువురు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమం లో గురు స్వామి దూసరి వెంకటేష్ గౌడ్, నాలమాను యుద్ధవ్ గౌడ్, దూసరి మహేష్, ముకేశ్ యాదవ్, లోకేష్, శీతల్, తేజ, శేకర్ గౌడ్ పాల్గొన్నారు.